# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 11-4-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :29 సంచిక: 185 పేజీలు:6 వెల: రూ.1/-

## 12న సీఎం కేసీఆర్ ఇఫ్తార్ విందు.. ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు

హైదరాబాద్, ఏప్రిల్ 10:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తోన్న సంగతి తెలిసిందే. అలాగే ఈ సంవత్సరం కూడా ఇఫ్తార్ విందుకు ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి సోమవారం నాడు ఎల్బీ స్టేడియంలో ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. మత సామరస్యం వెల్లివిరిసే విధంగా రంజాన్ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు.

## ఎంఎంటీఎస్ పరుగులు.. ఐటీ ఉద్యోగులకు తప్పిన తిప్పలు

హైదరాబాద్ ఏప్రిల్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వరకు ఎంఎంటీఎస్ పరుగులు పెడుతుండటంతో ఐటీ ఉద్యోగులకు తిప్పలు తప్పాయి. ప్రధాని నరేంద్రమోదీ శనివారం ఈ ఎంఎంటీఎస్ రైలును లాంఛనంగా ప్రారంభించిన విష్యం తెలిసిందే. ఇప్పటికే ఈ మార్గంలోని అన్ని రైల్వే స్టేషన్లలోనూ అధికారులు బుకింగ్ కోసం ఏర్పాట్లు చేశారు.బొల్లారం రైల్వేస్టేషన్ను) ఆధునీకరించారు. సికింద్రాబాద్లో ప్రారంభమయ్యే ఈ రైలు లాలాగూడగేట్, మల్కాజిగిరి, దయానంద్నగర్, సఫిల్గూడ, రామకృష్ణాపురం, అమ్ముగూడ, కెవలరీ బ్యారక్స్, అల్వాల్, బొల్లారం బజార్, గుండ్లపోచంపల్లి గౌడవెల్లి స్టేషన్లమీదుగా మేడ్చల్ చేరుకోనుంది. ఈ రైలు అందుబాటులోకి రావడం వల్ల ప్రధానంగా సాఫ్ట్వేర్ ఉద్యోగులకు ప్రయాణం సులభం కానుంది.ఇప్పటి వరకు మల్కాజిగిరి, దయానంద్నగర్, సఫిల్గూడ, రామకృష్టాపురం ప్రాంతాల ఐటీ ఉద్యోగులు మెట్టుగూడ వెళ్ళి మెట్రో రైలు ద్వారా హైటెక్సిటీ లేదా గచ్చిబౌలి వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆయా ప్రాంతాల నుంచి సికింద్రాబాద్కు, అక్కడి నుంచి ఎంఎంటీఎస్లో హైటెక్ సిటీకి చేరుకోవచ్చు. సొంత వాహనంలో అంత దూరం ట్రాఫిక్లో ప్రయాణించలేని వారికి ఇది ఉపయుక్తం కానుంది. బొల్లారం నుంచి సికింద్రాబాద్కు ప్రతీ 15 నిమిషాలకో సారి ఎంఎంటీఎన్ అందుబాటులో ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

## ఇద్దరు కీలక నేతలకు కేసీఆర్ బిగ్షాక్

హైదరాబాద్ ఏప్రిల్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉన్న ఇద్దరు నేతలకు ముఖ్యమంత్రి కేసీఆర్ షాక్ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో కీలక ఉన్న నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇరువురూ నిన్న అనుచరులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా కేసీఆర్, కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. గత ఏడాదిన్నర నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీపై ఆగ్రహంతో ఉంటూ వస్తున్నారు. సీఎం కేసీఆర్పై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అయినప్పటికీ అధిష్టానం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా ఆయన మద్దతుదారులపై బీఆర్ఎస్ అధిష్టానం వేటు వేసింది. దమ్ముంటే తనపై వేటు వేయాలని ఇప్పటికే పొంగులేటి సవాల్ విసిరారు. ఈ క్రమంలో నిన్నటి ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కాసేపటి క్రితమే అధినేత కేసీఆర్ ప్రెస్నోట్ను విడుదల చేశారు. పార్టీ నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందన ఇరువురిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు లేఖలో తెలిపారు. ఇప్పటికే పొంగులేటి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి తన మద్దతుదార్ల పేర్లను ప్రకటించారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్, పొంగులేటి వర్గానికి మాత్రమే పోటీ ఉంటుందని ఆయన ఇప్పటికే స్పష్టం చేశారు.మరోవైపు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి హర్షవర్ధన్ చేతిలో ఓడిపోయారు. ఆ తరువాత హర్షవర్ధన్ బీఆర్ఎస్లో చేరారు. అప్పటి నుంచి జూపల్లి, హర్షవర్ధన్ మధ్య గొడవ రోజు రోజుకు ముదురుతున్న నేపథ్యంలో స్వయంగా మంత్రి కేటీఆరే రంగంలోకి దిగి జూపల్లిని బుజ్జగించారు. అయినప్పటికీ పార్టీకి వ్యతిరేకంగా జూపల్లి వ్యాఖ్యలు చేశారు. పొంగులేటి వర్గంతో చేతులు కలపడంతో జూపల్లి కృష్ణారావుపైన కూడా పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంది. వీరిద్దరితో పాటు మరికొంతమంది నేతలను పొంగులేటి శిబిరంలో చేరే అవకాశాలు ఉన్న నేపథ్యంలో వారిపైనా కూడా బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## మర్తనపేట బీరప్ప స్వామి సేవలో ఏనుగు మనోహర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): కోనరావుపేట మండలం మర్తన్ పేట గ్రామంలో జరుగుతున్న బీరప్ప కామరాతి కల్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామికి మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు ప్రజలపై ఉండే ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాలు వెలుగు ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో

సర్పంచులు వంశీకృష్ణా రావు, బొజ్జ మల్లేశం, కురుమ సంఘం అధ్యక్షుడు ఇరుమల్ల తిరుపతి, ఉపాధ్యక్షుడు జడ మల్లేశం, పెద్ద కురుమ ఇరుమల్ల కనకయ్య, వేములవాడ అర్బన్ మండల కురుమ ఘం అధ్యక్షుడు ముత్త మహేష్, పీఏసీఎస్ డైరెక్టర్ కాసారపు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీనివాస్, దేవరాజు, పర్శరాములు, బాలమల్లు, దేవయ్య, మహేష్, నాగరాజు, తిరుపతి తదితరులు ఉన్నారు.

### నేటి కందం- నేటికి అందం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

కం॥ వనితలను గౌరవించుచు
అనవరెడి 'మాతృత్వ భద్రతా దినము'ను నే
మనమున స్మరియించుకొనెద
వనయుమమహిళామణులకు వందనములిడుచున్!!

(ఏప్రిల్ 11 ప్రపంచ మాతృత్వ&ంవ భద్రతా దినోత్సవం...)



-రాధశ్రీ
సెల్:9494481210

## పూలే ఆశయాలు నేటికి స్ఫూర్తిదాయకం : సీఎం కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 10:ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త, మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్ఫూర్తిదాయకమేనని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా ఈ దేశానికి పూలే చేసిన సేవలు, త్యాగాలను సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు.

బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా..

వర్ణ, లింగ వివక్షకు వ్యతిరేకంగా, దళిత, గిరిజన, బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా జ్యోతిబా పూలే దాదాపు రెండు వందలం ఏండ్ల క్రితమే కార్యాచరణ చేపట్టారని సీఎం పేర్కొన్నారు. వారు అనుసరించిన సామాజిక సమానత్వ పంథా, నాటి భారతీయ సమాజంలో కొనసాగుతున్న సాంప్రదాయ సామాజిక విలువలను, వ్యవస్థలను సమూలంగా మార్చివేసేందుకు బాటలు వేసిందని కేసీఆర్ తెలిపారు. గుణాత్మక మార్పు దిశగా.. దేశంలోని స్త్రీలు, దళిత బహుజనులు ఉద్యమించేలా పూలే కార్యాచరణ పురికొల్పిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

పూలే ఆశయాలను నెరవేర్చే దిశగా..

మహాత్మా పూలేను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయంగా తన గురువుగా ప్రకటించుకున్నారని సీఎం గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే వంటి మహనీయుల ఆశయాలను నెరవేర్చేదిశగా తెలంగాణ ప్రభుత్వం తన ప్రాధాన్యతాక్రమాన్ని రూపొందించుకుని అభివృద్ధి సంక్షేమ కార్యాచరణను అమలు చేస్తున్నదని కేసీఆర్ స్పష్టం చేశారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం..

జ్యోతిబా ఫూలే అందించిన స్ఫూర్తితో 'వికాసమే వివక్షకు విరుగుడు' అనే విధానాన్ని అనుసరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నదని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నేడు తెలంగాణలోని దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాలు, మహిళలు.. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, సాంస్కృతికంగా, విద్యాపరంగా మెరుగైన ఫలితాలు సాధించి సామాజిక సమానత్వ దిశగా పురోగమించాయని సీఎం పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీల ప్రగతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు..

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో ఎక్కువ శాతం బహుజన వర్గాలు లబ్ధిదారులుగా వున్నారని సీఎం తెలిపారు. అందరితో పాటుగా దళితబంధు, షెడ్యూల్డ్ కులాలు, తెగల ప్రత్యేక ప్రగతినిధి, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్షిప్, ఎస్సీలకు నైపుణ్య శిక్షణ, ఎస్సీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, షెడ్యూల్డ్ తెగల ప్రత్యేక ప్రగతి నిధి, పారిశ్రామికవేత్తలకు అండగా టీఎస్ ప్రైడ్, ఎస్టీలకు 101 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, గిరిజనులకు ఆత్మగౌరవ భవనాలు, గ్రామ పంచాయతీలుగా గిరిజన తండాలు వంటి అనేక కార్యక్రమాలను, ఎస్సీ ఎస్టీల ప్రగతి కోసం ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు.

బీసీల వికాసానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు..

అదే సందర్భంలో.. బీసీల వికాసానికి మహాత్మాజ్యోతిబా ఫూలే విదేశీ విద్యానిధి, బీసీ గురుకులాలు, గొర్రెల పంపిణీ, బెస్త, ముదిరాజుల ఉపాధి కోసం చెరువుల్లో చేపల పెంపకం, బీసీలకు ఆత్మగౌరవ భవనాలు, గీత, చేనేత, మత్స్యకార్మికులకు ప్రమాద బీమా, కల్లు దుకాణాల పునరుద్ధరణ, గీత కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు, నేతన్నకు చేయూత, సెలూన్లకు ఉచిత్ విద్యుత్ ద్వారా నాయీ బ్రాహ్మణులకు చేయూత, రజకులకు ఆధునిక లాండ్రీ యంత్రాలు, దోభీ ఘాట్ల నిర్మాణం వంటి కార్యక్రమాలను సంబ్బండ వర్గాల సంక్షేమం కోసం అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. ఫూలే ఆశయ సాధన దిశగా మహిళలకు గురుకుల విద్యతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

అన్ని వర్గాలకు సమానత్వం ఆవిష్కరిస్తాం..

అణగారిన వర్గాలు, బహుజనుల సమగ్ర వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వారి సామాజిక, ఆర్థిక ఆత్మగౌరవాలను ద్విగుణీకృతం చేస్తున్నాయని సీఎం అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి వెనుక మహాత్మా ఫూలే ఆదర్శాలు, ఆశయ సాధన లక్ష్యాలు ఇమిడి ఉన్నాయని సీఎం అన్నారు. తెలంగాణలో సాధిస్తున్న విజయాలు దేశానికి ఆదర్శంగా నిలిచిన నేపథ్యంలో భారత సమాజంలో అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు సమానత్వం ఆవిష్కరించే దిశగా తెలంగాణ ప్రభుత్వం తన కార్యాచరణను కొనసాగిస్తూనే ఉంటుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

## చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు కేసీఆర్ వల్లే సాధ్యం : మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమాలు తీసుకురావాలనే కల్పన కేవలం కేసీఆర్ లాంటి నాయకుడితోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఈ తొమ్మిదేండ్లలో అన్ని రకాల కార్యక్రమాలు అద్భుతంగా జరిగాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు నిరంతరం, నిర్విఘ్నంగా సాగాలంటే కేసీఆర్ లాంటి మనసున్న నాయకుడు ఉంటేనే అమలవుతాయి. పేదలకు లాభం జరుగుతుంది. ఇంకేవరు వచ్చినా ఈ కార్యక్రమాలన్నీ మాయమైపోయే పరిస్థితి ఏర్పడుతది అని మంత్రి కేటీఆర్ తెలిపారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గండిలచ్చపేట గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, సావిత్రీభాయి పూలే విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. కేసీఆర్ ప్రగతి ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఈ గ్రామంలో తెలంగాణ దళిత బంధు అనే కార్యక్రమం కింద ఇద్దరు సోదరులు కలిసి రూ. 25 లక్షలతో ఏర్పాటు చేసుకున్న పౌల్ట్రీ ఫాం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు కేటీఆర్. పోయినవారం ఎల్లారెడ్డిపేటలో దళితబంధు పథకం కింద రైస్ మిల్లును ప్రారంభించాం. పదిరె గ్రామంలో 9 మంది కలిసి 90 లక్షలతో పెట్రోల్ బంక్ పెట్టుకున్నారని కలెక్టర్ చెప్పారు. దాన్ని కూడా అంబేద్కర్ జయంతి తర్వాత ప్రారంభించుకుంటామని తెలిపారు. గండిలచ్చపేటలో దళిత బంధు కింద 30 కుటుంబాలు వ్యాపారాలు మొదలు పెట్టాయి. ఆర్థికంగా ఎదుగుతున్నందుకు గండిలచ్చపేట దళితులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలపుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు.

గుండె నిండా ధైర్యం ఉంటేనే ఇలాంటి పథకాలు అమలవుతాయి..

దళిత బంధు లాంటి పథకాలు అమలు కావాలంటే నాయకుడికి గుండె నిండా ధైర్యం ఉండాలన్నారు కేటీఆర్. ఊకదంపుడు ఉపన్యాసాలతో ఐదేండ్లు టైం పాస్ చేసిన సీఎంలు చాలా మంది ఉన్నారని తెలిపారు. కానీ కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధుతో వ్యాపారాలు పెట్టి, లాభాలు పొందుతున్నామని లబ్దిదారులు చెబుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 40 వేల కుటుంబాలకు లబ్ది జరిగిందని తెలిపారు.

### ఉత్తమ గ్రామపంచాయతీలు తెలంగాణలోనే..

భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో వైకుంఠధామం ఏర్పాటు చేసుకున్నాం అని కేటీఆర్ వెల్లడించారు. డంపింగ్ యార్డు, నర్సరీ, ట్రాక్టర్ ట్రాలీ, పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసుకున్నాం. ఇలాంటి పథకాలు దేశంలోని ఇతర గ్రామాల్లో లేవు. ఈ తీరుగా పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఉత్తమ గ్రామపంచాయతీలు తెలంగాణలోనే ఉన్నాయని కేంద్రం ప్రకటించింది. ఇలాంటి పనులు చేయడం వల్లే అవార్డులు వస్తున్నాయన్నారు. కంటి వెలుగులాంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదు. గుడ్డితనం వచ్చే దాకా బతికిన వారు చాలా మంది ఉన్నారు. వయసు పెరిగే కొద్ది కంటి, ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే సీఎం కేసీఆర్ నాయకత్వంలో కంటి వెలుగు కార్యక్రమం చేపట్టాం. అవసరమైన వారికి కండ్లద్దాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

### కాంగ్రెస్, బీజేపీ నేతల కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందడం లేదా..?

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు కాంగ్రెస్, బీజేపీ నేతల కుటుంబాలకు అందడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ ప్రభుత్వం రైతుబంధు అమలు చేయలేదు.

కాంగ్రెస్, బీజేపీ నేతల ఇంటికి నీళ్లు, 24 గంటల నాణ్యమైన కరెంట్ వస్తలేదా.. రైతుబంధు, రైతుబీమా వస్తలేదా..? ఆసరా పెన్షన్లు వస్తలేవా.. ఇవన్నీ వాస్తవాలు కాదా..? ఆలోచించామని కోరుతున్నా.. విమర్శ కోసం విమర్శ చేయడం కాదు. నాయకుడికి దమ్ముంటే సంపద సృష్టించి పేదలకు పంచాలనే సంకల్పం ఉంటే ఇవన్నీ జరుగుతాయి. ఇదే గండిలచ్చపేటలో 2014కు ముందు ఒక ఎకరం భూమి విలువ ఎంత..? ఇవాళ ఎంత పెరిగింది అనేది ఆలోచించాలి అని కేటీఆర్ సూచించారు.

## ప్రభుత్వాన్ని విమర్శించే వాళ్లకు మహిళలే బుద్ధి చెప్పాలి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు



హైదరాబాద్, ఏప్రిల్ 10:ప్రభుత్వాన్ని విమర్శించే వాళ్లకు మహిళలే ముందుండి బుద్ధి చెప్పాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు పిలుపునిచ్చారు. దేవరుప్పుల, కొడకండ్లలో రాష్ట్రంలోనే తొలిసారిగా పాలకుర్తి నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, తొలి విడత శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మిషన్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకున్న మహిళల అనుభవాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బాగుంటేనే కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం బాగుపడుతుందన్నారు.

తనకు మహిళల సామాజిక, ఆర్థిక పరిస్థితులు బాగా తెలుసునన్నారు. అనాదిగా మహిళలు పడుతున్న ఇబ్బందులు కళ్లారా చూశానని, అందుకే కుట్టు శిక్షణ, మిషన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రూ.5.10 కోట్లతో ర్యక్రమాన్ని పాలకుర్తిలో ప్రయోగాత్మకంగా చేపట్టామని, 10వేల మందికి శిక్షణ ఇవ్వడం లక్ష్యమన్నారు. తొలి విడతగా 3వేలమంది శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటి వరకు వెయ్యి మంది శిక్షణ పూర్తి చేసుకున్నారన్నారు. ఒక్కో గ్రామంలో 100 మంది మహిళలు శిక్షణ తీసుకోవాలని, శిక్షణ పూర్తయిన వాళ్లకు జూలై నుంచి వరంగల్ టెక్స్టైల్ పార్క్లో ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు.

ఉద్యోగాలకు వెళ్లలేని వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా చేస్తామని, మహిళలను సైనికుల్లా తయారవ్వాలన్నారు. ఇచ్చిన మాట మీద నిలబడే మంచి మనుషులు మహిళలని, వారి కోసమే తాను ఇదంతా చేస్తున్నానన్నారు. నా కోసం, సీఎం కేసీఆర్ కోసం నిలబడాలన్నారు. ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్కు అండగా నిలుస్తూ.. ప్రభుత్వాన్ని విమర్శించే వారికి మహిళలే ముందుండి బుద్ధి చెప్పాలన్నారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడే వాళ్లను ఎదురించాలన్నారు. తనను గెలిపించిన అందరి రుణం తీర్చుకుంటానన్నారు.

## ప్రభుత్వం పంపిన మూడు బిల్లులకు గవర్నర్ ఆమోద ముద్ర

### -పెండింగ్ బిల్లులుపై తెలంగాణ గవర్నర్ తమిళిసై కీలక నిర్ణయం..
### -వివాదం సమసినట్టేనా..?

హైదరాబాద్ ఏప్రిల్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: కేసీఆర్ సర్కార్ అసెంబ్లీలో ఆమోదించి తన వద్దకు పంపిన బిల్లులపై తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఎట్టకేలకు కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిన బిల్లుల్లో మూడు బిల్లులకు తెలంగాణ గవర్నర్ తమిళిసై సోమవారం ఆమోద ముద్ర వేశారు. రెండు బిల్లులను గవర్నర్ తమిళిసై ప్రభుత్వానికి తిప్పి పంపారు. మరో రెండు బిల్లులను గవర్నర్ తమిళిసై రాష్ట్రపతికి పంపారు. గవర్నర్ దగ్గర మరో మూడు బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. తాము ఎన్నో రకాల ఉద్దేశాలు, లక్ష్యాలతో బిల్లులను ఆమోదించి పంపితే గవర్నర్ ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్లో పెడుతున్నారని ప్రభుత్వ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, బిల్లుల్లో స్పష్టత కొరవడిందని, ప్రభుత్వం పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వడం లేదని, అందుకే పెండింగ్లో పెట్టాల్సి వస్తోందని రాజ్భవన్ వర్గాలు ఇన్నాళ్లూ చెప్పుకొచ్చాయి. గత సెప్టెంబరులో జరిగిన శాసన సభ సమావేశాల్లో ప్రభుత్వం ఎనిమిది బిల్లులను ఆమోదించి, అదే నెల 13న గవర్నర్ తమిళిసైకి పంపించింది. వాటిలో జీఎస్టీ బిల్లును మాత్రమే గవర్నర్ ఆమోదించారు. మిగతా ఏడింటిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ బిల్లుల విషయంలో గవర్నర్ తాజాగా పైన పేర్కొన్న విధంగా నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

## పూలే జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్గా కట్కూరి లక్ష్మి

హైదరాబాద్ ఏప్రిల్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ 11న నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ గా కట్కూరి లక్ష్మి నియమితులైనారు. 'బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా గత 20 సంవత్సరాలుగా పోరాటాలను చేస్తూ బిసి ల సమస్యలపై పోరాటాలు చేస్తున్న కట్కూరి లక్ష్మి సేవలను గుర్తించిన ప్రభుత్వం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ నియమించింది. ఈ సందర్భంగా కట్కూరి లక్ష్మి మాట్లాడుతూ తనను కన్వీనర్ గా నియమించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ కు, అందుకు సహకరించిన రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్యకు కట్కూరి లక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## మతిస్థిమితం లేని భార్య.. ఇంట్లోనే భర్త మృతదేహంతో మూడు రోజులు

ఖమ్మం,ఏప్రిల్ 10:। మతిస్థిమితం లేని ఓ మహిళ తన భర్త చనిపోయాడన్న విషయం గ్రహించలేదు. భర్త చనిపోయి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఆయన శవంతో ఇంట్లోనే ఉండిపోయింది. మృతదేహం ఉబ్బి దుర్వాసన వెదజల్లినప్పటికీ ఆమె తన పని తాను చేసుకుంటూ గడిపింది. ఈ ఘటన ఖమ్మం జిల్లాలోని కొణిజెర్లలో వెలుగు చూసింది.

వివరాల్లోకి వెళ్తే.. రైల్వే మాజీ ఉద్యోగి బీ వీరభద్రం(65), తన భార్య మంగమ్మతో కలిసి శాంతి నగర్లో నివాసం ఉంటున్నాడు. వీరభద్రం పెద్ద కుమారుడు వెంకట కృష్ణ బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి కాగా, ఖమ్మం పట్టణంలో నివసిస్తున్నాడు. మరో కుమారుడు, కుమార్తె హైదరాబాద్లో నివాసం ఉంటున్నారు. తండ్రి అనారోగ్యానికి గురికావడం, తల్లికి మతిస్థిమితం లేకపోవడంతో వెంకటకృష్ణ ప్రతి రోజు వారికి ఫోన్ చేసి యోగక్షేమాలు అడిగేవారు. అయితే ఏప్రిల్ 6వ తేదీన వెంకట కృష్ణ ఫోన్ చేసినప్పటికీ తండ్రి సమాధానం ఇ?వలేదు. తల్లినే ఫోన్లో ఏదో మాట్లాడి పెట్టేసింది.



# నిరంకుశత్వ భావనలు భుజాన వేసుకుంటున్న ప్రపంచ దేశాలు?!

## ('వి-డెమ్'స్ డెమక్రసీ రిపోర్ట్ ఇండియా-2023' తాజా నివేదిక ఆధారంగా)

ప్రపంచ దేశాలు ప్రజాస్వామ్య విలువలను పక్కనపెడుతూ నిరంకుశత్వ భావనలను భుజాన వేసుకొని పయనిస్తున్నట్లు తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. స్వీడెన్ యూనివర్సిటీ ఆఫ్ గోతెన్‌బర్గ్‌కు సంబంధించిన వి-డెమ్ ఇనిస్టిట్యూట్ తాజాగా విడుదల చేసిన 'డెమక్రసీ రిపోర్ట్ 2023 : ఆటోక్రటైజేషన్ చేంజింగ్ నేచర్' నివేదిక ప్రపంచవ్యాప్త దేశాల్లో ప్రజాస్వామ్య లేదా నిరంకుశ పాలనలకు సంబంధించిన లోతైన విశ్లేషణలు చేసి తమ ఫలితాలను వెల్లడించింది. ప్రపంచ దేశాల ఉదార ప్రజాస్వామ్యసూచిక (లిబరల్ డెమక్రటిక్ ఇండెక్స్, యల్‌డిఐ) ఆధారంగా పాలన విధానాలకు పరిశీలించిన పిదప దేశాలను నాలుగు సమూహాలుగా విభజించడం జరిగింది. ఉదార ప్రజాస్వామ్య దేశాలు (లిబరల్ డెమమక్రసీ), ఎన్నికల ప్రజాస్వామ్య(ఎలక్టోరల్ డెమక్రసీ) దేశాలు, ఎన్నికల నియంకుశత్వ (ఎలక్టోరల్ ఆటోక్రసీ) దేశాలు, పూర్తి నిరంకుశత్వ (క్లోజ్డ్ నిరంకుశత్వ) దేశాలుగా వర్గీకరించారు. గత దశాబ్ద కాలంలో భారతదేశంలో అకడమిక్ స్వేచ్ఛతో పాటు ప్రజాస్వామ్య విలువలు తగ్గినట్లు, నిరంకుశత్వ ధోరిణి పెరిగినట్లు తేల్చారు.

### అత్యుత్తమ ఉదార ప్రజాస్వామ్య దేశాలు:

ఉదార ప్రజాస్వామ్యం లేదా లిబరల్ డెమక్రసీ అమలు అవుతున్న దేశాల జాబితాలో అగ్రభాగాన డెన్మార్క్, స్వీడెన్, నార్వే, కోస్టారికా, న్యూజిలాండ్, స్విస్, ఇస్టోనియా, బెల్జియం, ఐర్లాండ్, ఫిన్‌లాండ్ లాంటి 10 దేశాలు ఉన్నాయి. ఎన్నికల నిరంకుశత్వం లేదా ఎలక్టోరల్ ఆటోక్రసీ వర్గంలో ఇండియా చోటు దక్కించుకుంది. ఉదార ప్రజాస్వామ్య సూచిక (యల్‌డిఐ) ఆధారంగా తయారు చేసిన 179 దేశాల జాబితాలో ఇండియాకు 97వ స్థానం దక్కినట్లు, యల్‌డిఐ ఆధారంగా చివరి 40 - 50 శాతం దేశాల్లో చేరినట్లు నివేదిక వెల్లడించింది. 'ఆటోక్రటైజర్స్'విభాగంలోని తొలి 10 దేశాల్లో భారత్ కూడా ఉన్నట్లు తెలుస్తున్నది. ఇండియాలో ఆంటీ-ప్లూరల్ పొలిటికల్ పార్టీల వ్యవస్థ వల్ల నిరంకుశత్వ పాలనకు దారులు పడుతున్నట్లు తెలుస్తున్నది. ఎలక్టోరల్ డెమక్రసీ ఇండెక్స్‌లో 108వ స్థానాన్ని, డెలిబెరేటివ్ కాంపొనెంట్ ఇండెక్స్‌లో 102వ స్థానాన్ని, సమతావాద భాగ సూచిక(ఇగాలిటేరియన్ కాంపొనెంట్ ఇండెక్స్)లో 123వ స్థానాన్ని ఇండియా పొందడం గమనించాలి. దక్షిణ ఆసియా దేశాల యల్‌డిఐ జాబితాలో 88వ స్థానంలో శ్రీలంక, 71వ స్థానంలో నేపాల్, 65వ స్థానంలో భూటాన్ మెరుగైన స్థానాలను దక్కించుకోగా ఇండియా మాత్రమే వెనుకబడి 93వ స్థానాన్ని పొందడం విచారకరం. పాకిస్థాన్‌కు మాత్రం 110వ స్థానం దక్కడం జరిగింది.

### పెరుగుతున్న నిరంకుశత్వ పాలన విధానాలు:

ప్రపంచ దేశాల్లో నిరంకుశత్వ పాలన విధానాలు క్రమంగా పెరుగుతున్నాయని, 2022లో 42 దేశాలు నిరంకుశత్వ పాలనను చేరుకున్నట్లు తెలుపబడింది. ప్రపంచ జనాభాలో 72 శాతం ప్రజలు (5.7 బిలియన్) నిరంకుశత్వ పాలనలో మగ్గుతున్నట్లు, వీటిలో 28 శాతం (2.2 బిలియన్) పూర్తి నిరంకుశత్వ (క్లోజ్డ్ ఆటోక్రసీ) పాలనలో జీవిస్తున్నట్లు విశ్లేషించబడింది. ఎలక్టోరల్ ఆటోక్రసీ అనుభవిస్తున్న జనాభా 3.5 బిలియన్ ఉన్నట్లు పేర్కొనబడింది. గత మూడు దశాబ్దాల్లో ప్రజాస్వామ్యం పలుచబడడం, నిరంకుశత్వ భావనలు చిక్కబడడం గమనించారు. ప్రపంచవ్యాప్తంగా 13 శాతం (దాదాపు ఒక బిలియన్) జనాభా మాత్రమే ఉదార ప్రజాస్వామ్యాలను (లిబరల్ డెమక్రసీ) అనుభవిస్తున్నట్లు నివేదిక స్పష్టం చేసింది. పలు దేశాల్లో భావ ప్రకటన స్వేచ్ఛ 35 దేశాల్లో తగ్గుతున్నదని, 47 దేశాల్లో మీడియా నియంత్రణ (సెన్సార్‌షిప్ ఆఫ్ మీడియా) పెరుగుతున్నదని, 37 దేశాల్లో పౌర సమాజ పాత్ర తిరోగమన దిశలో పడిపోవడం, 30 దేశాల్లో ఎన్నికల విలువలు తుంగలో తొక్కబడుతున్నట్లు పేర్కొనబడింది. 2020 నుండి కరోనా విపత్తు చర్యల్లో భాగంగా పలు దేశాల ప్రభుత్వాలు ప్రజాస్వామ్య పాలనలను, పార్లమెంటరీ నిర్ణయాలను, పౌరుల హక్కులు/స్వేచ్ఛలను తోసేసి నిరంకుశత్వ పాలన వైపు మొగ్గు చూపారని తెలుస్తున్నది.

### ప్రజాస్వామ్య విలువలు పలుచబడడానికి కారణాలు:

ఇమురు కొరత, యుద్ధాలు, విపత్తులు, లాక్‌డౌన్‌లు, కఠిన నియమనిబంధనలు లాంటి ప్రతికూలతలను బూచీగా చూపుతూ పలు దేశాలు నిరంకుశ పాలన కొరడాలు ఝులపడం కూడా జరిగినట్లు తెలుస్తున్నది. కరోనా మహమ్మారి విజృంభించిన కాలంలో 42 దేశాలు నిరంకుశత్వ పాలనలను రుచి చూశాయని తెలుపబడింది. పలు సంస్థలు తమ అధ్యయనాల ద్వారా ఇండియాను ఎన్నికల నిరంకుశత్వం (ఎలక్టోరల్ ఆటోక్రసీ), పాక్షిక స్వేచ్ఛ (పార్టలీ ఫ్రీ), వెనుదిరుగుతున్న ప్రజాస్వామ్యం (బ్యాక్‌స్లైడింగ్ డెమక్రసీ), ప్రధాన తిరస్కరణ (మేజర్ డిక్లైనర్) దేశంగా విశ్లేషించడం జరిగిందని గుర్తు చేసుకోవాలి. ప్రజాస్వామ్య విలువలకు పట్టం కడుతూ, నిరంకుశత్వ ధోరిణిలకు చరమగీతం పాడడం జరిగితేనే 8 బిలియన్ల ప్రపంచ మానవాళి సుఖసంతోషాలతో సహజీవనం గడుపుతారని నమ్ముదాం, ఆ దిశగా గళాలు విప్పుదాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# కూరగాయల వ్యర్థాల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్న తెలంగాణ



హైదరాబాద్, ఏప్రిల్ 10:బోయిన్‌పల్లి వెజిటబుల్ మార్కెట్ అమలు చేస్తున్న వినూత్న వ్యర్థ పదార్థాల నిర్వహణ వ్యవస్థ ప్రధాని నరేంద్ర మోదీ దృష్టిని ఆకర్షించింది.ప్రధాని మోదీ మన్ కీ బాత్ ఎపిసోడ్‌లో బయోఎలక్ట్రిసిటీ, జీవ ఇంధనం మరియు బయో-ఎరువు ఉత్పత్తి ప్రాజెక్ట్‌ను ప్రశంసించారు. మార్కెట్‌లోని వ్యర్థాలు ఇప్పుడు సంపదగా మారుతున్నాయని పేర్కొన్న ప్రధాని "సబ్జీ మండీలలో కూరగాయలు అనేక కారణాల వల్ల కుళ్ళిపోయి, అపరిశుభ్రమైన పరిస్థితులను వ్యాప్తి చేయడం మనం గమనించాము. అయితే హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి కూరగాయల వ్యాపారులు వ్యర్థ కూరగాయలతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నారు. ఇది ఆవిష్కరణ యొక్క శక్తి" అని తెలిపారు. కొన్నేళ్ల క్రితం కూరగాయల వ్యర్థాల నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయడం చాలా విచిత్రమైన ఆలోచన, కానీ ఇప్పుడు కాదు. ఎందుకంటే హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ దీన్ని ఆచరణలో చూపుతోంది. మార్కెట్‌లో ప్రతి రోజూ దాదాపు 10 టన్నుల వ్యర్థాలు సేకరించబడతాయి. ఇది ఇంతకు ముందు వ్యర్థ పదార్థంగా మిగిలేది. కానీ ఇప్పుడు అది కూరగాయల మార్కెట్‌కు ప్రధాన విద్యుత్ వనరుగా మారింది.

బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ " ఈ మార్కెట్ నుంచి సేకరించే కూరగాయలు, పండ్ల వ్యర్థాలతో దాదాపు 500 యూనిట్ల విద్యుత్, 30 కిలోల జీవ ఇంధనం ఉత్పత్తి అవుతుందన్నారు. ఉత్పత్తి చేయబడిన విద్యుత్తు ఇక్కడి వీధిలైట్లు, 170 స్టాల్స్, పరిపాలన భవనం మరియు నీటి సరఫరా నెట్‌వర్క్‌కు విద్యుత్తును అందిస్తుంది.అలాగే ఉత్పత్తి చేయబడిన జీవ ఇంధనం మార్కెట్ వాణిజ్య వంటగదికి పంప్ చేయబడుతుంది.బయోగ్యాస్ ప్లాంట్‌ను ఇప్పుడు "స్థిరమైన భవిష్యత్తుకు మార్గం" అని పిలుస్తారు. మార్కెట్‌లో ఏర్పాటు చేసిన క్యాంటీన్ కూడా ఈ ప్లాంట్ ద్వారా ఉత్పత్తి చేయబడ్డ విద్యుత్ ద్వారా నడుస్తోంది. మార్కెట్ యార్డ్‌కు అవసరమైన 650-700 యూనిట్ల విద్యుత్తుకు 7-8 టన్నుల కూరగాయలు అవసరం. సగటున 400 యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి వ్యర్థాలు ఉత్పన్నమవుతాయి. ఫలితంగా మార్కెట్ కూడా శుభ్రంగా మరియు కాలుష్య రహితంగా ఉంటోంది. వివిధ అంతర్జాతీయ ప్రతినిధులు కూడా ప్లాంట్‌ను సందర్శించి మా ప్రయత్నాలను అభినందించారు." అని తెలిపారు.

బోయిన్‌పల్లిలోని వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్‌లో వ్యర్థాలను క్రమబద్ధీకరించడం మరియు వేరు చేయడం, యంత్రాలను ఆపరేట్ చేయడం మరియు పరిపాలనా పనులను నిర్వహించడం వంటి పనుల్లో అవకాశాలను కల్పించడం ద్వారా మహిళలకు ఉపాధిని కల్పిస్తుంది. ఈ ప్లాంట్ మహిళా కార్మికులకు స్థిరమైన ఆదాయాన్ని అందించడంతో పాటు నైపుణ్యాభివృద్ధికి అవకాశం కల్పిస్తుంది.

బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగిని రుక్మిణి దేవమ్మ మాట్లాడుతూ "బయోగ్యాస్ ప్లాంట్‌లో మా పనికి మంచి జీతం ఇస్తున్నారు. అలాగే అవసరమైన మాస్క్‌లు, గమ్ బూట్‌లు, గ్లోవ్‌లు వంటి భద్రతా సామగ్రిని కూడా మాకు అందించారు. అటువంటి సురక్షితమైన వాతావరణాన్ని పొందిన తర్వాత మాతో పని చేయడానికి మేము ఇతరులను ప్రోత్సహిస్తున్నాము." అని తెలిపారు.

బోయిన్‌పల్లి మార్కెట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..రోజుకు సగటున 10 టన్నుల వ్యర్థాలు వెలువడుతున్నాయి. ఈ వ్యర్థాలు సంవత్సరానికి సుమారుగా 6,290 కిలోల సిఓ2ని ఉత్పత్తి చేయగలవు. ఇది పర్యావరణానికి మరింత హాని కలిగించవచ్చు. ఈ సమస్యను పరిష్కరించేందుకు బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ అధికారులు ఈ వ్యర్థాలను ఇంధనంగా మార్చాలని నిర్ణయించారు.

### బోయిన్‌పల్లి బయోగ్యాస్ ప్లాంట్

బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌తో పాటు సమీపంలోని యార్డుల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను (కుళ్లిన మరియు అమ్ముడుపోని కూరగాయలు) నగరం నలుమూలల నుండి సేకరిస్తారు.

ఆ కూరగాయలు చిన్న ముక్కలుగా తరిగి కన్వేయర్ బెల్ట్ మీదుగా ష్రెడర్‌కు పంపబడతాయి. వ్యర్థాలు ముక్కలు చేసే ప్రక్రియకు లోనవుతాయి. ఇక్కడ అన్ని కూరగాయలను చిన్న మరియు ఏకరీతి పరిమాణంలో పొడి చేసి గ్రైండర్‌కు పంపుతారు. ఈ గ్రైండర్ ఆ వ్యర్థాలను మరింత పల్ప్‌గా చూర్ణం చేస్తుంది. దీనిని స్లర్రీ అని కూడా పిలుస్తారు. వాటిని వాయురహిత డైజెస్టర్‌లకు పంపుతుంది.

ఇక్కడ ఉత్పత్తి చేయబడిన గ్యాస్ ఉపయోగించే వరకు బెలూన్లలో నిల్వ చేయబడుతుంది. జీవ ఎరువును గ్యాస్ కాకుండా ఉప ఉత్పత్తిగా పొందవచ్చు.ప్రత్యేక ట్యాంక్‌లో బయోగ్యాస్ సేకరించబడుతుంది మరియు పైప్‌లైన్ వ్యవస్థ ద్వారా వంట కోసం పంపబడుతుంది. జీవ ఇంధనం 100% బయోగ్యాస్ జనరేటర్‌లోకి సరఫరా చేయబడుతుంది. ఇది కోల్డ్ స్టోరేజీ గదులు, నీటి పంపులు, దుకాణం, వీధి దీపాలు మొదలైన వాటి కరెంటు అవసరాల కోసం ఉపయోగించబడుతుంది.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్, గీతనాథ్ (2021) నిధులతో ఈ బయోగ్యాస్ ప్లాంట్‌ను సిఎస్ఐఆర్-ఐఐసిటి (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్-ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) మార్గదర్శకత్వం మరియు పేటెంట్ టెక్నాలజీ కింద ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియను హైదరాబాద్‌కు చెందిన అహూజా ఇంజినీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్


ఆహ్వానము

TELANGANA PUBLIC LIBRARIES DEVELOPMENT ASSOCIATION
తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం
(Regd. No. 155/2022)
మరియు
తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
సంయుక్త ఆధ్వర్యములో

కవి సమ్మేళనం

తేది 12-04-2023 న సా॥ 4-00 గం॥లకు రవీంద్ర భారతి (మినీ హాలు) హైదరాబాద్‌లో
కొక్కుల దేవేందర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడినది.

ముఖ్య అతిథులు

డా॥ ఆయాచితం శ్రీధర్ గారు, అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్
శ్రీ జూలూరి గౌరి శంకర్ గారు, అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి
డా॥ మామిడి హరికృష్ణ గారు, సంచాలకులు, తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ
డా॥ పత్తిపాక మోహన్ గారు, రీజినల్ మేనేజర్, సౌత్ ఇండియా నేషనల్ బుక్ ట్రస్ట్, భారత ప్రభుత్వం
శ్రీమతి అయినంపూడి శ్రీలక్ష్మి గారు, ఉప సంచాలకులు, తెలుగు విశ్వవిద్యాలయం
డా॥ బండారు సుజాత శేఖర్ గారు, బతుకమ్మ పాటల పరిశోధకురాలు

ఆత్మీయ అతిథులు

సేవా రత్న డా॥ ఎస్.యం. హుస్సేనీ (ముజీబ్) గారు, అధ్యక్షులు, TNGOS Union Hyderabad Dist.
శ్రీమతి కే. ప్రసన్న రాంమూర్తి గారు, చైర్‌పర్సన్, హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ

కవి సమ్మేళనం నిర్వహణ
శ్రీ చిక్కా రామదాసు గారు, అధ్యక్షులు - తెలుగు సాహిత్య కళా పీఠం

కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు

శ్రీ కందుకూరి శ్రీరాములు గారు
శ్రీ కందాళై రాఘవాచార్య గారు
శ్రీమతి దేవనపల్లి వీణావాణి గారు
శ్రీ కోట్ల వేంకటేశ్వర్ రెడ్డి గారు
శ్రీ వేణు నక్షత్రం గారు
శ్రీ దాసరి మోహన్ గారు
శ్రీ వేణుశ్రీ గారు
శ్రీ గజవెల్లి దశరథ రామయ్య గారు
శ్రీమతి బండారు పుష్పలత గారు
శ్రీ రూప్ కుమార్ డబ్బీకార్ గారు
డా॥ బోనాల ప్రకాష్ గారు
శ్రీ చిక్కా శంకర్ గారు
శ్రీ యెనుగంటి నవనీత రావు గారు
శ్రీమతి వద్దేపల్లి విజయలక్ష్మి గారు
శ్రీ చిక్కా నర్సింహ్ములు గారు
డా॥ మండల స్వామి గారు
శ్రీ తంగెళ్లపల్లి కనకాచారి గారు
శ్రీ వైద్యం భాస్కర్ గారు
శ్రీ కె.ఎల్. కామేశ్వర్ రావు గారు
శ్రీ పెద్దూరి వెంకట దాసు గారు
శ్రీ సాధనాల వెంకటస్వామి నాయుడు గారు
శ్రీమతి యం. అరుణ కుమారి గారు
శ్రీ నక్క హరికృష్ణ గారు
శ్రీ టి. ఆశీర్వాదం గారు
శ్రీ వంగరి విష్ణు గారు

కందుకూరి శ్రీరాములు, అధ్యక్షులు, తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
డా॥ బెల్లంకొండ సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు
దాచేపల్లి బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం
కొక్కుల దేవేందర్, వ్యవస్థాపకులు, అధ్యక్షులు, తెలంగాణ ప్రజా గ్రంథాలయాల అభివృద్ధి సంఘం, సెల్ : 9396360081


### ఏప్రిల్ 10 &11వ తేదీలలో త్రిపురలో పర్యటించనున్న కేంద్ర డిఒఎన్ఇఆర్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:కేంద్ర డిఒఎన్ఇఆర్, పర్యాటం ఉ సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఏప్రిల్ 10 ఉ11, 2023న త్రిపురలో పర్యటించనున్నారు. ముఖ్యమంత్రి శ్రీ మనిక్ షా, డిఒఎన్ఇ ఆర్ మంత్రిత్వ శాఖకు చెందిన, ఎన్ఇసి, రాష్ట్రప్రభుత్వానికి చెందిన ఇతర సీనియర్ అధికారులతో కలిసి ఇప్పటివరకూ సాధించిన అభివృద్ధిని మంత్రి సమీక్షించనున్నారు. అనంతరం శ్రీ రెడ్డి అగర్తాలా- అఖౌరా రైలు ప్రాజెక్టు ప్రాంత తనిఖీని నిర్వహించనున్నారు. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా మంత్రి నార్త్ ఈస్ట్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ ఉ గ్లోబల్ ఎంప్లాయబిలిటీ (ఈశాన్య ప్రాంత భద్రత శిక్షణ/ విద్య ఉ ప్రపంచ స్థాయిలో ఉపాధి) అన్న సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఆయన ఏషియన్ కన్ఫ్లూయెన్స్ థింక్ ట్యాంక్ నిర్వహించే నార్త్ ఈస్ట్ ఇండియా, బాంగ్లాదేశ్ అండ్ బే ఆఫ్ బెంగాల్ ఇన్ ఇండో- పసిఫిక్ బిల్డింగ్ ఆన్ పార్ట్నర్‌షిప్: దఇ వే ఫార్వార్డ్ (ఇండో-పసిఫిక్ ప్రాంత భాగస్వామ్యంలో నిర్మాణమవుతున్న ఈశాన్య భారత్, బాంగ్లాదేశ్, బంగాళాఖాతం: భవిష్యత్ మార్గం) అన్న సంవాదంలో పాల్గొని తన అభిప్రాయాలను వ్యక్తం చేయనున్నారు.

### భారతదేశానికి ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కొత్త గుర్తింపు తెచ్చారు... కేంద్ర మంత్రి శ్రీ తోమర్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:లఘు ఉద్యోగ భారతి గ్వాలియర్ లో ఏర్పాటు చేసిన స్టార్ట్ అప్ సదస్సు 2023 ను కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ ఈరోజు ప్రారంభించారు. సదస్సును ప్రారంభించిన అనంతరం ఏర్పాటైన సమావేశంలో మాట్లాడిన శ్రీ తోమర్ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలో భారతదేశం నూతన గుర్తింపు పొందిందన్నారు. బ్రిటిష్ కాలం నాటి బానిస మనస్తత్వం నుంచి భారతదేశం బయటపడిందని దేశంలో మొత్తం దృశ్యం మారి పోయిందన్నారు. ఈ ఘనత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ వల్లే సాధ్యమైందని అన్నారు.

దేశంలో ప్రతిభకు ఎప్పుడూ కొరత లేదని శ్రీ తోమర్ అన్నారు. అయితే, ఇంత కాలం ప్రతిభ గుర్తింపుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిభను ప్రదర్శించే వేదిక అందుబాటులో లేకపోవడంతో భారతీయుల ప్రతిభ ప్రపంచానికి తెలియ లేదన్నారు. ప్రతిభకు గుర్తింపు లేకపోవడం తో ప్రతిభావంతులు నిరాశ నిస్పృహలతో విదేశాలకు వెళ్లేందుకు ఆసక్తి కనబరిచారనున్నారు. అయితే, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అమలు చేసిన విధానాలతో మొత్తం పరిస్థితి మారిపోయినదని శ్రీ తోమర్ అన్నారు. సానుకూల పరిస్థితి ఏర్పడే విధంగా శ్రీ నరేంద్ర మోదీ అమలు చేసిన విధానాల వల్ల దేశంలో మాత్రమే కాకుండా ప్రపంచం మొత్తం మీద పరిస్థితిలో మార్పు వచ్చిందన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్‌లో తెలంగాణ - కెసిఆర్ సంచలన నిర్ణయం..




హైదరాబాద్, ఏప్రిల్ 10:హైదరాబాద్ - విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటుపరం కాకుండా అడ్డుకునేందుకు కెసిఆర్ సర్కార్ ప్రయత్నాలు ప్రారంభించింది.. ఇందుకోసం విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్డింగ్ లో పాల్గొనాలని నిర్ణయించారు కెసిఆర్.. తెలంగాణలో చేపట్టిన మౌలిక వసతుల ప్రాజెక్టులకు తద్వారా ఉక్కును సమకూర్చుకోవాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఆసక్తి వ్యక్తీకరణ (ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్-ఈవోఐ) కోసం వెంటనే విశాఖ వెళ్లి అధ్యయనం చేయాలని ఉన్నతాధికారుల బృందాన్ని సీఎం ఆదేశించారు. ఒకటి రెండు రోజుల్లోనే వైజాగ్ వెళ్లనున్న బృందం యాజమాన్యం సేకరిం చదలచుకున్న నిధులు, తిరిగిచ్చే ఉత్పత్తులు, లేదంటే నిధులను వెనక్కి చెల్లించే విధివిధానాలు, ఇతర నిబంధనలు, షరతులను అధ్యయనం చేస్తుంది.

ఇది ఇలాఉంటే విశాఖ ఉక్కు కర్మాగారాన్ని విక్రయించాలన్న కేంద్రం నిర్ణయాన్ని తెలంగాణ మంత్రి కేటీఆర్ ఇటీవల బహిరంగంగానే విమర్శించారు. బీజేపీ అనుకూల కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పేందుకు చేస్తున్న కుట్రలో ఇది తొలి అడుగని దుమ్మెత్తి పోశారు. ఈ మేరకు కేంద్రానికి లేఖ కూడా రాశారు. మరోవైపు, బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఇటీవల స్టీల్ ప్లాంట్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులను కలిశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ప్రైవేటీకరణను తాత్కాలికంగా అడ్డుకునేందుకు ఉన్న అవసరమైన పరిష్కార మార్గాలను వారు సూచించారు. వాటిని ఆయన కేసీఆర్, కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కేసీఆర్ నిన్న ఈ విషయమై ప్రగతి భవన్‌లో ఉన్నతాధికారులతో చర్చించారు. అనంతరం ఈవోఐలో పాల్గొనాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ టెండర్లు కనుక తెలంగాణ ప్రభుత్వ సొంతమైతే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల విక్రయంపై తమ పార్టీ వ్యతిరేకతను బలంగా చాటచ్చొన్నది కేసీఆర్ అభిప్రాయం. ఫ్యాక్టరీ నిర్వహణ కోసం మూలధనం/ ముడిసరుకుల కోసం నిధులు ఇచ్చి ఉక్కు ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు యాజమాన్యం నిర్వహిస్తున్న ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనల బిడ్డింగులో సింగరేణి లేదంటే రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ లేదంటే నీటిపారుదల శాఖ పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. స్టీల్ ప్లాంట్ నుంచి కొనుగోలు చేసే ఉక్కు వల్ల ప్రభుత్వానికి గణనీయంగా ఆదాయం మిగులుతుందని భావిస్తున్నారు..

15తో ముగియనున్న గడువు

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో భాగస్వామిగా చేరేందుకు ఉక్కు, ముడి ఉక్కు తయారీపై ఆసక్తి ఉన్న సంస్థల నుంచి వ్యాపార ప్రతిపాదనలను ఆహ్వానిస్తూ మార్చి 27న యాజమాన్యం ప్రకటన విడుదల చేసింది. ఈవోఐ దాఖలు చేసే సంస్థలు ఉక్కు లేదంటే ఉక్కు తయారీ ముడిపదార్థాల వ్యాపారం చేసి ఉండాలి. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా తమ ప్రతిపాదనలు సమర్పించాల్సి ఉంటుంది. ఈ తేదీలోగానే తెలంగాణ ప్రభుత్వం బిడ్ వేసేందుకు సమాయత్తమవుతున్నది.

# ఉత్తర బంగాల్‌లోని సరిహద్దు ప్రాంతాలు & త్రిశక్తి కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్, ఈ నెల 8, 9 తేదీల్లో, త్రిశక్తి కార్ప్స్ జీవోసీతో పాటు ఉత్తర బంగాల్‌లోని వైమానిక దళ స్థావరం, సరిహద్దు ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, కార్యాచరణ ఉ లాజిస్టిక్స్ సన్నద్ధత పురోగతిని సమీక్షించారు. సుదూర ప్రాంతాల్లో మోహరించిన దళాలతో కూడా సీడీఎస్ సంభాషించారు. వారి ధైర్యాన్ని, వృత్తి నైపుణ్యాన్ని ప్రశంసించారు.సుక్నాలోని త్రిశక్తి కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని కూడా సందర్శించిన జనరల్ అనిల్ చౌహాన్‌కు, సిక్కిం ఉత్తర సరిహద్దు వెంబడి పరిస్థితిని సైనిక అధికారులు వివరించారు. తూర్పు సిక్కింలో ఇటీవలి హిమపాతం వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో స్థానికులకు సాయం చేయడానికి ముందుకు రావడం, బలగాల భద్రత కోసం చేసిన ఏర్పాట్లను సీడీఎస్ ప్రశంసించారు. కఠిన శిక్షణ, అన్ని సమయాల్లో అప్రమత్తతపై దృష్టి పెట్టాలని సీడీఎస్ సూచించారు. సమాచార సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు, సైబర్ బెదిరింపులు, ప్రతిదాడులు వంటి విషయాలపై అవగాహనతో, సైనికులు తమను తాము సన్నద్ధంగా ఉంచుకోవాలని స్పష్టం చేశారు.

## కొలువు తీరిన కొత్త కలెక్టర్ షన్మోహన్

తిరుపతి, ఏప్రిల్ 10: చిత్తూరు జిల్లా నూతన కలెక్టర్ గా సగిలి షన్మోహన్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రెండేళ్లుగా చిత్తూరు జిల్లా కలెక్టర్ గా పని చేస్తున్న హరినారాయణన్ నెల్లూరు జిల్లా కలెక్టర్ గా బదిలీ కావడంతో ఆ స్థానంలో షన్మోహన్ నియమితులైన విషయం విదితమే. కాగానే ఉదయం షన్మోహన్ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు. అనంతరం చిత్తూరు జిల్లా సచివాలయానికి చేరుకున్న షన్మోహన్ కు జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ స్వాగతం పలుకగా వేద పండితులు ఆశీర్వదించారు. కొత్త కలెక్టర్ ను ఇతర జిల్లా స్థాయి అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

# మోదీ ప్రసంగంపై కేసీఆర్ రియాక్ట్ కాకపోవడం వెనుక అసలు కథ?

హైదరాబాద్ ఏప్రిల్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఫరేడ్ గ్రౌండ్ వేదికగా కేసీఆర్ సర్కార్‌పై మాటల తూటాలు పేల్చిన సంగతి తెలిసిందే. కేసీఆర్, బీఆర్ఎస్ పేరు ప్రస్తావించకుండానే పరోక్షంగా ఓ రేంజ్‌లోనే విమర్శలు గుప్పించారు. ఈ మధ్య బహిరంగ సభల్లో రాజకీయ విమర్శలు పెద్దగా చేయని ప్రధాని.. హైదరాబాద్ సభలో కూడా పెద్దగా పాలిటిక్స్ ప్రస్తావన తీసుకురాకపోవచ్చని బీజేపీ కార్యకర్తలు, నేతలు భావించారు. అయితే కమలం పార్టీ కార్యకర్తలు, నేతలకు ఊహాకందని రీతిలో కేసీఆర్ సర్కార్‌ను కడిగిపారేశారు. దీంతో బీజేపీ శ్రేణుల్లో కొత్త జోష్ వచ్చినట్లయ్యింది. కుటుంబ పాలన, తెలంగాణ ప్రభుత్వం అవినీతి పాలన ఆఖరికి దర్యాప్తు సంస్థల వరకూ అన్ని విషయాలను ప్రస్తావిస్తూ మోదీ మాట్లాడారు. ప్రధాని తెలుగులో ప్రసంగం ప్రారంభించి మొదలుకుని ముగిసే వరకూ కార్యకర్తలు, అభిమానులు ఎనలేని ఉత్సాహంతో చాలా ఓపిగ్గా విన్నారు. ఇంతవరకూ అంతా ఓకే కానీ.. ప్రెస్‌మీట్ పెట్టినా, బహిరంగ సభలు పెట్టినా బీజేపీపై ఓ రేంజ్‌లో విరుచుకుపడే ముఖ్యమంత్రి కేసీఆర్ మోదీ విమర్శలపై.. అది కూడా హైదరాబాద్ వేదికగా ప్రధాని చేసిన కామెంట్స్‌పై ఇంత వరకూ స్పందించనే లేదు. ఏదో ఇద్దరు, ముగ్గురు ముఖ్యనేతలు మినహా ఎవరూ పెద్దగా కౌంటర్లు ఇవ్వలేక పోయారని బీఆర్ఎస్ శ్రేణులు కాస్త అసంతృప్తితో ఉన్నాయట. ఇంతకీ మోదీ విమర్శలపై కేసీఆర్ స్పందిస్తారా..? లేదా సార్ సప్పుడు చేయకుండా సైలెంట్‌గానే ఉండిపోతారా..? ఒకవేళ స్పందిస్తే ఎప్పుడు..? అనేదానిపై అటు బీజేపీలో.. ఇటు బీఆర్ఎస్‌లో ఒకటే చర్చ నడుస్తోంది.

### ఏం జరుగుతుందో..!?

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి.. రాష్ట్రంలోని కేసీఆర్ సర్కార్ మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయన్న విషయం విదితమే. ముఖ్యంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా మారిన తర్వాత కేసీఆర్ అస్సలు ఆగలేదు. ప్రెస్‌మీట్ పెట్టినా.. బహిరంగ సభలు పెట్టిన మోదీ సర్కార్‌ను కడిగిపారేసేవారు. అయితే తెలంగాణలో గత కొన్ని రోజులుగా పెను ప్రకంపనలు రేపే ఘటనలు జరిగాయ్. ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఎమ్మెల్సీ కవిత ఆరోపణలు ఎదుర్కోవడం, ఇప్పటికే మూడుసార్లు విచారణకు హాజరుకావడం ఇదంతా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ పెద్ద రచ్చే అయ్యింది. ఇక తెలంగాణలో జరిగిన టీఎస్‌పీఎస్సీ, టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారం.. దీనిపై ప్రతిపక్ష పార్టీలు ఆందోళనలు, నిరసనలతో అట్టుడుకించాయ్. యాఖూఅ పేపర్ లీకేజీలో మంత్రి కేటీఆర్‌కు సంబంధం ఉందని ఆరోపించిన వారందరికీ నోటీసులు ఇవ్వడం, ఆఖరికి పరువు నష్టం దావా వేయడం కూడా పెద్ద సంచలనమే. అంతేకాదు ఇంకో అడుగు ముందుకేసి టెన్త్ పేపర్ లీకేజీలో పాత్ర ఉందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేయడం రచ్చ రచ్చే అయ్యింది. స్వరాష్ట్రంలో ఇంత జరిగినా, సర్కార్‌పై పెద్ద మచ్చ పడినా ఇంతవరకూ కేసీఆర్ అస్సలు స్పందించనే లేదు. ఇవన్నీ అటుంచితే.. కేసీఆర్ అడ్డాకే వచ్చిన మోదీ పరోక్షంగా ధ్వజమెత్తారు. అవినీతిపరులు జైలుకేనంటూ డైరెక్టుగా సంకేతాలు కూడా ఇచ్చేశారు. అవినీతిపరులను శిక్షించాలా.. వద్దా..? మీరే చెప్పడం అంటూ ప్రజలనే ప్రశ్నించారు ప్రధాని. ఇలా ఒకట్రెండు కాదు కేసీఆర్ సర్కార్ గురించి ఎన్నిరోజులుగా మాట్లాడాలని మోదీ మనసులో పెట్టుకున్నారో కానీ ఫరేడ్ గ్రౌండ్ వేదికగా మొత్తం కక్కేశారు.

### ఈ స్కెచ్ మామూలుగా లేదుగా..!

ప్రధానికి హైదరాబాద్‌లో అడుగుపెట్టింది మొదలుకుని తిరుగుపయనం అయ్యేవరకూ ప్రతిచోటా కేసీఆర్‌పై ప్రజల్లో మైనస్ చేయాలని పక్కా స్కెచ్‌తోనే బీజేపీ యత్నించిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదెలాగంటే.. మోదీని స్వాగితం చడానికి సీఎం కేసీఆర్ అస్సలు రారంటే రారని ముందుగా తెలిసినప్పటికీ.. ఆయన వస్తారని శాలువా తీసుకురావడం, సీఎంను సన్మానించాలని బీజేపీ అనుకోవడం.. ఇవన్నీ ఒక ఎత్తయితే ఫరేడ్ గ్రౌండ్‌లో జరిగిన సభలో మోదీ సీటు పక్కనే కేసీఆర్ కోసం ప్రత్యేకంగా కుర్చీ వేయడం ఇవన్నీ జనాల్లోకి తీసుకెళ్లి కేంద్రం అంటే పడకపోవచ్చు కానీ కనీసం అభివృద్ధి పనులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సహకరించట్లేదనే భావన ప్రజల్లో కలిగించడం కోసం విశ్వప్రయత్నాలన్నీ చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నాయట. అయితే దీనికి కౌంటర్ ఎలా ప్లాన్ చేయాలో తెలియక బీఆర్ఎస్ పెద్దలు తలలు పట్టుకుంటున్నారట.

### రియాక్షన్ ఎప్పుడో..!

ఢిల్లీలోని బీజేపీ పెద్దలు కానీ.. రాష్ట్రంలోని కమలనాథులు ఎవరేం మాట్లాడినా గంటల వ్యవధిలోనే ప్రెస్‌మీట్ పెట్టి మరీ కేసీఆర్ కౌంటరిచ్చేసేవారు. అయితే గత కొన్ని రోజులుగా తెలంగాణలో ఇంత జరుగుతున్నా.. మోదీ విమర్శలు గుప్పించినా 'సార్ ఎందుకు సప్పుడు చేయట్లేదు' అని సొంత పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఆలోచనలో పడ్డారట. ఏమున్నా ఇలాంటి ఆరోపణలు, విమర్శలు వచ్చిన 24 గంటల్లోనే కౌంటరిస్తే బాగుంటుందని.. కానీ కేసీఆర్ మాత్రం గంటలు గడిచినా రియాక్ట్ అవ్వకపోవడం గులాబీ శ్రేణులు నొచ్చుకుంటున్నాయట. అయితే ఇన్‌సైడ్‌గా వినిపిస్తున్న టాక్ ప్రకారం.. రెండు మూడ్రోజుల్లోనే కేసీఆర్ తప్పకుండా ప్రెస్‌మీట్ పెడతారని విశ్వసనీయవర్గాల సమాచారం. ఒకవేళ ఇది వీలుకాని పక్షంలో ఈనెల చివర్లో జరిగే బీఆర్ఎస్ ఆవిర్భావ సభావేదికగా ప్రధాని మాట్లాడిన ప్రతీమాటకు కేసీఆర్ కౌంటరిస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెప్పుకుంటున్నాయి. అయితే బీజేపీ మాత్రం మోదీ మాట్లాడిన మాటలన్నీ అక్షరాలా నిజం కాబట్టే కేసీఆర్ నుంచి స్పందనలేదని చెప్పుకుంటోంది.

మొత్తానికి చూస్తే.. కేసీఆర్ ప్రెస్‌మీట్ కోసం కోట్లాదిమంది బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఎదురుచూపులు చూస్తున్నారు. మరి సార్ ఎప్పుడు మీడియా మైక్ ముందుకొస్తారో.. ఏం మాట్లాడుతారో.. కౌంటర్లు ఎలా ఉంటాయా..? అని ఎంతో ఆత్రంగా బీఆర్ఎస్ శ్రేణులు వేచి చూస్తున్నాయ్. ఏం జరుగుతుందో.. ఎప్పుడు గులాబీ బాస్ ప్రెస్‌మీట్ పెడతారో ఏంటో మరి.

# కేంద్రాన్ని నిలదీసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

సిద్దిపేట, ఏప్రిల్ 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథకు నిధులు ఇవ్వకుండా కేంద్రం మోసం చేసిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మండిపడ్డారు. ఈ సందర్భంగా కేంద్రాన్ని ఆయన నిలదీశారు. ఆరు జిల్లాల్లో మిషన్ భగీరథ నీళ్ల పంపిణీకి స్థిరీకరించేందుకు ఉపయోగపడే భారీ ప్రాజెక్టుకు ట్రయల్ రన్ నిర్వహించారు. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలను తరలించేందుకు సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మంగోల్ వద్ద రూ.1,212 కోట్లతో నిర్మించిన రిజర్వాయర్‌ను త్వరలోనే ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో సోమవారం నాడు మంత్రులు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రయల్ రన్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. రూ. 1,212 కోట్లతో ఈ రిజర్వాయర్ పనులు చేపట్టామని తెలిపారు. 9 నియోజకవర్గాలోని 16 మున్సిపాలిటీలకు, 1,900 ఆవాసలకు తాగునీరు అందనుందని పేర్కొన్నారు. మిషన్ భగీరథ దేశంలోనే తెలంగాణకు మకుటాయమానంగా నిలుస్తోంది. ఈ పథకాన్ని కేంద్రం అనేకసార్లు ప్రశంసిస్తూ, అవార్డుల మీద అవార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణను చూసి నేర్చుకోవాలని ఇతర రాష్ట్రాలకు చెప్పింది. కానీ కేంద్రం మాత్రం తెలంగాణకు సహకరించదని మండిపడ్డారు. మన పథకాలను కేంద్రం కాపీ కొడుతున్నది అని ధ్వజమెత్తారు. వర్షపు నీళ్లను ఫిల్టర్ చేసి ఇంటింటికి నీళ్లు ఇస్తే, ఇతర రాష్ట్రాల్లో ఇచ్చేది బోర్ల నీళ్లు అని గుర్తు చేశారు. మిషన్ భగీరథకు నిధులు ఇస్తామని కేంద్రం ఇవ్వకుండా మోసం చేసింది అని ఎర్రబెల్లి దయాకర్ రావు ధ్వజమెత్తారు.

# మోడీని ఓడించేందుకు ఏకమైన కామ్రేడ్స్




హైదరాబాద్, ఏప్రిల్ 10:వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే దేశం సర్వనాశనం అవుతుందని, 2024 ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమే ప్రధాన లక్ష్యంగా ఇప్పటి నుంచే సమైక్య పోరాటాలు నిర్వహించాలని సీపీఐ , సీపీఎం సంయుక్త సమ్మేళనం పిలుపునిచ్చింది. మోడీని ఓడిస్తేనే దేశం బతుకుతుందని లేకుంటే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించింది. వామపక్ష, సెక్యులర్, ప్రాంతీయ శక్తులు అప్రమత్తం కావాలని లేకపోతే భారీ మూల్యం చెల్లించకతప్పదని ఆందోళనవ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం రెండు పార్టీలు కలిసే ప్రజాసమస్యలపై పోరాటాలు చేయాలని ఏకాభిప్రాయాన్ని ప్రకటించాయి. ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సీపీఐ, సీపీఎం సంయుక్తంగా చారిత్రక సమ్మేళనం నిర్వహించాయి. ఈ సమ్మేళనానికి సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఇరు పార్టీలకు చెందిన దాదాపు 10 వేల మంది నాయకులు పాల్గొన్నారు.దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగ హక్కులను కాపాడు కునేందుకు లౌకిక శక్తులు కలిసి రావాలని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రిగా నరేంద్రమోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబాని తదితర ప్రైవేట్ వ్యక్తులకు దారాధత్తం చేస్తున్నారని విమర్శించారు. గడచిన తొమ్మిదేళ్లలో 11 లక్షల కోట్ల రుణాలను కార్పేరేట్ సంస్థలకు మాఫీచేసి దేశ ఆర్థిక వ్యవ స్థను చిన్నాభిన్నం చేశారని మండిపడ్డారు. బీజేపీయేతర ప్రభుత్వాల గద్దె దింపేందుకు ఈడీ, సీబీఐలను కేంద్రం విచ్చలవిడిగా వాడుకుంటోందని ఆరోపించారు.

రాజ్యాం గాన్ని మార్చి కాషాయ రాజ్యాంగాన్ని తీసుకురావాలనే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రాజ్యాం గాన్ని మార్చేసి మనుధర్మాన్ని తీసుకువస్తామని బీజేపీ దాని అనుబంధ సంస్థలు చేస్తున్న సవాల్‌ను స్వీకరించి వచ్చే ఎన్నికల్లో ఈ మతతత్వ శక్తులను ఓడిద్దామని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా పిలుపునిచ్చారు. కుల, మతోన్మా దాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య సమైక్యతకు గొడ్డలిపెట్టుగా మారిన బీజేపీని ఓడించేందుకు వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని విజ్ఞప్తిచేశారు. ఆర్థిక అసమాతలు, కులవివక్ష, నిరుద్యోగం విపరీతంగా పెరిగి ప్రజలు ముఖ్యంగా యువత నిరాశ, నిస్పృహలకు గురవు తోందని రాజా ఆందోళన వ్యక్తం చేశారు. ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే సంస్కృతి, ఒకే రాజకీయ పార్టీ (బీజేపీ) , ఒకే ప్రధాని అంటూ బీజేపీ చేస్తున్న కుట్రలను భగ్నం చేయాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సమాఖ్య వ్యవస్థ (ఫెడరల్ సిస్టం)కు పెను ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు ఎర్రజెండాలు ఒక్క జెండాగా మారాలని లెఫ్ట్ శ్రేణులకు రాజా పిలుపునిచ్చారు.

### చట్టసభల్లో ప్రాతినిథ్యముండాలి

బీజేపీ హయాంలో అభివృద్ధి జరగటం లేదని ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు మాత్రం ఘనంగా జరుగుతున్నాయని సీపీఎం పొలిట్ బ్యూ?రో సభ్యుడు బీవీ రాఘువులు విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు అతిపెద్ద అవినీతి ప్రభుత్వమేదైనా ఉందంటే అది మోడీ ప్రభుత్వమేనని ఆరోపించారు. చట్ట సభల్లో ప్రాతినిధ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని, కమ్యూనిస్టులు చట్ట సభల్లో లేకపోతే గుడిలో విగ్రహం లేని దేవుడిలా పరిస్థితి ఉంటుందని రాఘువులు చమత్కరించారు.

### ఐక్యత అసాధ్యమేమీ కాదు: నారాయణ

లెఫ్ట్ పార్టీల మధ్య ఐక్యత అసాధ్యమేమీ కాదని, కింద మీరు గిచ్చుకుంటే ?,పైన మేం గిల్లుకుంటామని, అలాంటి పరిస్థితి రానివ్వవద్దని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ తన సహజ దోరణిలో వ్యాఖ్యానించి అందరినీ నవ్వించారు.

### జగన్నాథ రథచక్రాల్లా నడుద్దాం: కూనంనేని

సీపీఐ, సీపీఎం ఒక్క తల్లికి పుట్టిన బిడ్డలని జగన్నాథ రథచక్రాల్లా కలిసి నడుద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. వామపక్షాల నేతలు ఎవరికి కూడా లొంగరని, నిజంగావారు లొంగిఉంఈ సంగమం దేశానికి సంకేతం: తమ్మినేనిసీపీఐ, సీపీఎం కలిసి ఏర్పాటు చేసిన ఈ సమ్మేళనం దేశానికి సంకేతమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇప్పుడు ఆరంభమైన ఈ ఐక్యత ఇకపై కూడా కొనసాగుతుందని చెప్పారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగేందుకు కృషి చేస్తామని కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం హామీ ఇచ్చారు.

# గ్రీవిన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్



ఖమ్మం,ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): గ్రీవిన్స్ డే దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అధికారులను ఆదేశించారు.సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకుని ఐడిఓసిలోని సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ,ఆయా శాఖాధికారుల కు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు.ఈ సందర్భంగా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామం నుండి పిల్లి విజయ్ కుమార్, తనకు1.10 ఎకరాల పొలం ఉన్నట్లు, ప్రక్కనున్న రైతు తన 5 గుంటల పొలాన్ని కలుపుకొని సాగు చేసుకుంటున్నట్లు, సర్వే చేయించి, తన పొలానికి హద్దులు ఏర్పాటు చేయాలని కోరగా, ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.వైరామండలం సోమవరం గ్రామం నుండి కె.రాహుల్ సాయి, తాను వికలాంగుడినని,వికలాంగ ధృవీకరణకు సదరం క్యాంపు ఏర్పాటుకు కోరగా,జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.కొణిజేర్ల మండలం గోవతి నుండి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు,తనకు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేలో నష్టపోయిన పైపులకు నష్ట పరిహారం ఇప్పించగలందులకు కోరగా,పిడి, నేషనల్ హైవేకు పరిశీలించి,తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కూసుమంచి మండలం గట్టు సింగారం నుండి గుగులోతు బాలు,తనకు గన్యా తాండ సర్వే నెం.102/1లో 1.00ఎకరం,127/ఏ లో 1.1250ఎకరం భూమి ఉన్నట్లు,అట్టి భూమిని ఖాతా నెం.729పాస్ బుక్ లో కలువగలందులకు కోరగా,తహసీల్దార్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.బోనకల్ మండలం నారాయణపురం నుండి కె.కనకారావు, తనకు సర్వే నెం.137/ఆ/2లో 0.36,సర్వే నెం.8/ఊ/1 లో 0.05ఎకరం భూమి వారసత్వం క్రింద వచ్చిందని,పట్టేదారుగా నమోదుచేసి,పాస్ బుక్ ఇప్పించాలని కోరగా,తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి గ్రామంనుండి ఎం.వీరస్వామి,సర్వే నెం. 218లో15 కుంటల వ్యవసాయేతర భూమి ఉన్నట్లు,నాలా కన్వర్షన్ కొరకుదరఖాస్తు చేసినట్లు, అనుమతికై కోరగా,పరిశీలించి,తగుచర్య చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామం నుండి వంకాయల పుల్లమ్మ, సర్వే నెం.14 లో 3.24ఎకరాల భూమికి అసైన్డ్ పట్టా ఇప్పించుటకు కోరగా,తహసీల్దార్ కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంనుండి పివివిఎస్. శివరామకృష్ణ, సర్వే నెం.లు340/అ/అ/1,339/అ,334/2/28/2/1/2,334/2/45/4/అ/2 లలో అనధికారలేఅవుట్లు చేసినట్లు,గతంలో ఉన్న రహదారిని మూసివేసి,అక్రమ ప్రహరీ గోడ కట్టినట్లు తగుచర్యకై దరఖాస్తు లో కోరగా,జిల్లా పంచాయతీ అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.స్థానిక వికలాంగుల కాలని,రమణ గుట్ట నుండి బి.రమణ,తాను పశు సంవర్ధకశాఖలో పనిచేసి,పదవీ విరమణ పొందినట్లు,తనకు పెన్షన్, పీఆర్సీ ఇంకనూ మంజూరు కాలేదని ఇప్పించగలందులకు కోరగా,జిల్లా కలెక్టర్ జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిని తగుచర్యకై ఆదేశించారు.కల్లూరు మండలం చిన్న కోరుకొండి నుండి వేల్పుల అమృతమ్మ,తనకు1999లో ఇళ్ల పట్టా ఇచ్చినట్లు,కానీ స్థలం చూపించలేదని,చర్యకై కోరగా,తహసీల్దార్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.విద్యాపురం,మధిర మండలం నుండి ఏ.బిందు, తాను ప్రమాదంలో 6 నెలల క్రితం ఎడమకాలు కోల్పోయినట్లు,సదరం క్యాంపులో స్లాట్ బుక్ కు అవకాశం కల్పించాలని కోరగా, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తమకు డీఏ విడుదల, పీఆర్సీ 2023 ఏర్పాటు, సిపిఎస్ బదులు పాత పెన్షన్ పునరుద్ధరణ తదితర డిమాండ్ లపై దరఖాస్తు సమర్పించగా, అదనపు కలెక్టర్ ను తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక, మట్టిపై వైసిపి, టిడిపి మధ్య గరం గరం వార్



అమరావతి, ఏప్రిల్ 10: ఎన్నికలకు మరో ఏడాది సమయం ఉన్నప్పటికీ అధికార వైకాపా, ప్రతిపక్ష తెదేపా మధ్య యుద్ధ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. సిట్టింగులు, మాజీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ పార్టీ కేడర్‌తో రోడ్డెక్కుతున్నారు. అంశమే దైనా ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధ దాటి చేతల యుద్ధం వరకూ దారితీస్తోంది. మరీ ముఖ్యంగా ఇసుక, మట్టి అక్రమ రవాణా ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో నూ ప్రధాన భూమిక పోషిస్తోంది. దీనిపై అధికార వైకాపా తీరును ప్రతిపక్ష తెదేపా నేతలు ఎండగట్టే ప్రయత్నం చేసు ?తన్నారు. దానిని తిప్పికొట్టేందుకు వైకాపా నేతలు సన్నద్ధమౌ తున్నారు. ఈతరహా ఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి. అయితే, ఇసుక టెండర్లను ప్రైవేట్ కంపెనీ కి దక్కిందని, అలాంటప్పుడు తామెలా ఇసుక అక్రమ రవాణా చేస్తామంటూ వైకాపా నేతలు ప్రశ్నిస్తున్నారు. అక్రమాలే జరగనప్పుడు ప్రతి రోజూ వందలాది లారీలు హైదరాబాద్‌కు ఎలా తరలి వెళ్తున్నదని తెదేపా నేతలు ఎదురు ప్రశ్నిస్తు న్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం చిలికి చిలికి గాలివానగా మారుతోం ది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను చెదరగొట్టా ల్సిన పరిస్థితులు, 144వ సెక్షన్ విధించాల్సిన పరిస్థితులు తరచూ కని పిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితులను అరిక ట్టాలని పలువురు కోరుతున్నారు. ప్రశాంతంగా ఉండే పల్లె ల్లో ఇటువంటి ఘటనలు చోటుచేసుకోవడం మంచి పరిణా మం కాదని పలువురు సూచిస్తున్నారు. ఇరు పార్టీల నేతలు తమ తమ క్యాడర్‌ను సంయమనం పాటించేలా చూడాలని వారు సూచిస్తున్నారు.

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఇదే తరహా లో పలు సంఘటనలు చోటుచేసుగా తాజాగా గుంటూరు జిల్లా పెదకూరపాడులో జరిగిన ఘటన మరోసారి ఈ తరహా వివాదాలకు ఆజ్యం పోసింది. ఇసుక అక్రమ తవ్వకాలపై వైకాపా, తెదేపా నేతల మధ్య సవాళ్లతో పెదకూరపాడు నియో జకవర్గంలో తీవ్రఉత్కంఠ నెలకొంది. వైకాపా ఎమ్మె ల్యే నంబూరు శంకరరావు, తెదేపా మాజీ ఎమ్మెల్యే కొమ్మాల పాటి శ్రీధర్ మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్ల పర్వం నడిచింది. నేతలిద్దరూ ఆదివారం అమరేశ్వర స్వామి ఆలయానికి ప్రమాణం చేయడానికి వస్తామని ప్రకటించడం, ఆక్రమం లోనే ముందు రోజు రాతే శంకర్రావు అమరావతి చేరకున్నా రు. మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ కూడా ఆదివారం ఉదయం అమరావతికి వచ్చారు. ఇద్దరూ అమరావతి చేరుకోవడంతో పరిస్థితు లు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఈక్రమంలోనే మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌ను అరెస్టు చేయడంతో తెదేపా కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో శ్రీధర్‌ను అక్కడ నుండి తరలిం చారు. అనంతరం ఎమ్మెల్యే నంబూరు అమరేశ్వర స్వామి గాలిగోపురం వద్దకు పార్టీ శ్రేణులతో చేరుకుని శ్రీధర్‌కు వ్యతి రేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వైకాపా కార్యకర్తలను అక్కడ నుండి పంపేశారు.

పుట్టపర్తిలోనూ ఇసుక గొడవే

ఏప్రిల్ మొదటివారం లోఆధ్యాత్మిక పట్టణం పుట్ట పర్తిలో అధికార వైకాపా, ప్రతిపక్ష తెదేపా నేతలు ఘర్ష ణకు దిగడంతో ఉద్రిక్తంగా మారింది. ఒకరి పై ఒకరు రాళ్లు, కొబ్బరి కాయలు, చెప్పుళ్లు విసురు కోవడంతో పోలీ సులు లాఠీఛార్జ్ చేసి ఇరు వర్గాలను చెదర గొట్టారు. యువగళం యాత్రలో స్థానిక ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డిపై తెదేపా ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అవినీతి, భూ కబ్జాలు, ఇసుక మాఫియాను ప్రోత్స హిస్తున్నారని ఆరోపణలు చేయడంతో ఇదంతా మొద లైంది. ఎమ్మెల్యే దమ్ముంటే తెదేపా నేతల ఆరోపణలను రుజువు చేయాలని, స్థానిక సత్యమ్మ ఆలయానికి వచ్చి ప్రతిజ్ఞ చేయించాలని లోకేష్‌ను కోరారు. ఈ క్రమంలోనే మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డి ఎమ్మె ల్యే అయినప్పటి నుంచి నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, పుట్టపర్తి లో ఏ అభివృద్ధి జరిగినా గత తెదేపా హయాంలోనే జరిగిం దని అన్నారు.

పల్లె చేసిన ఛాలెంజ్‌ని స్వీకరించిన ఎమ్మెల్యే వర్గం ఏప్రిల్ 1 తేదీన దేవాలయంలో బహిరంగ చర్చకు ముహూర్తం ఫిక్స్ చేశారు. పుట్టపర్తి పోలీసులు మాత్రం పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉందని, ఆలయాన్ని సందర్శించవద్దని ఇరువర్గాలకు చెప్పారు. తెదేపా కార్యాల యం వద్ద పోలీసు సిబ్బందిని నియమించారు. రఘునాథ్ రెడ్డిని మొదట కార్యాలయం నుండి బయటకు రానివ్వలేదు. అయితే అఘునాథ్‌రెడ్డి గోడ దూకి గుడికి చేరుకున్నారు. దీనిని గమనించిన వైఎస్ఆర్సీ నేతలు కూడా అక్కడకు చేరుకున్నారు. ఎమ్మెల్యే కూడా అక్కడికి చేరుకుని ఇరువర్గా లు పరస్పరం దూషణలకు దిగారు. పోలీసుల చేత ఒప్పించి అప్పటికి అక్కడి నుంచి వెళ్లిపోతున్న వైఎస్సాం సీపీ కార్య కర్తలను టీ-డీపీ నేతలు రెచ్చగొట్టి గొడవకు దిగారు. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు చెప్పులు, కొబ్బరికాయులు వినురుకుని కొట్టు-కున్నారని పుట్టపర్తి పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు బలప్రయోగం చేసి ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ ఘర్షణలో మాజీ మంత్రి, ఎమ్మెల్యేలకు ఒక్కో వాహనం ధ్వంసమైంది.

మైలవరంలోనూ ఇదే తంతు

ఇక ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, మాజీ మంత్రి దేవినేని మధ్య ఇసుక, మట్టి అంశాలపై పెద్ద యుద్ధమే జరుగుతోంది. నియోజకవర్గంలో మట్టి మాఫియా విజృం భిస్తోంద ని, పోలవరం మట్టిని బొక్కేశారంటూ మాజీ మంత్రి దేవినేని ఉమా పదే పదే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయ డం పరిపాటిగా మారింది. దీనిని సవాల్‌గా తీసుకున్న స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తానే మట్టి మాఫి యాపై చర్యలు తీసుకోవాలంటూ అధికా రుల కు, కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీంతో విషయం మరింత రసకందా యంలో పడింది. తన నియోజక వర్గంలో తానుగానీ, తన అనుచరు లుగానీ ఇసుక, మట్టి అక్రమ రవాణా చేయడంలేదని, అలా నిరూపిస్తే తాను ఏం చేయడానికైనా సిద్ధమేనంటూ సవాల్ విసిరారు. ఇది ఇరు వర్గాల మధ్య ఇంకా రాజుకుంటూనే ఉంది.

# గిరిజన విద్యార్థుల పోస్ట్ కార్డు ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్, ఏప్రిల్ 10: తెలంగాణ గిరిజన జాతిని నిర్లక్ష్యం చేస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ గిరిజన విద్యార్థుల పోస్ట్ కార్డు ఉద్యమం పోస్టర్‌ను హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ ఆవిష్కరించారు. తెలంగాణ గిరిజనులకు సంబంధించిన కీలక అంశాలైన 10 శాతం రిజర్వేషన్ కేంద్రం రాజ్యాంగ సవరణ చేసి ఆమోదించడం, గిరిజన విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం ఈ రెండు అంశాలను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని వెంటనే ఆమోదించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ గిరిజన విద్యార్థులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పోస్ట్ కార్డులు రాసి పంపడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, రాష్ట్రంలోని గిరిజనులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఈ రాష్ట్రంలోని గిరిజనులు నష్టపోకుండా 10 శాతం రిజర్వేషన్ అమలు చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపారని మంత్రి స్పష్టం చేశారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు పెంచడంతో విద్య, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. విభజన చట్టం 2014 ప్రకారం కేటాయించిన గిరిజన విశ్వవిద్యాలయాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పాఠశాల మొదలుకొని యూనివర్సిటీ వరకు ప్రతి గిరిజన విద్యార్థి పోస్టుకార్డు ఉద్యమంలో పాల్గొంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ ప్రొఫెసర్ సీతారామ్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు జాన్సన్ రాథోడ్, ప్రొఫెసర్ రమణ నాయక్, బీఆర్ఎస్ గిరిజన విద్యార్థి నాయకుడు శ్రీను నాయక్, వివిధ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లూబ్రికెంట్ తయారీ ప్లాంట్ నిర్మించేందుకు సిద్ధమైన ఎక్సాన్ మొబిల్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:రాయ్‌గఢ్‌లోని మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన ఇసాంబే ఇండస్ట్రియల్ ఏరియాలో లూబ్రికెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను నిర్మించడానికి ఎక్సాన్ మొబిల్ దాదాపు రూ.900 కోట్లు (110 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిపింది

. కంపెనీ ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సామంత్, మహారాష్ట్రకు చెందిన సీనియర్ అధికారుల సమక్షంలో ఈ ప్రకటన చేసింది.

ఈసందర్భంగా ఎక్సాన్ మొబిల్ అఫిలియేట్ ల లీడ్ కంట్రీ మేనేజర్ మోంటే డాబ్సన్ మాట్లాడుతూ? తమ తొలి గ్రీన్ ఫీల్డ్ పెట్టుబడితో భారతదేశం పట్ల తమ దీర్ఘకాలిక నిబద్ధతను మరింత బలోపేతం చేయడం పట్ల తాము గర్విస్తున్నామన్నారు. మహారాష్ట్రలోని ప్లాంట్ అతిపెద్ద తయారీ కేంద్రాల్లో ఒకటని, ఆకర్షణీయమైన పెట్టుబడి వాతావరణానికి కారణంగా తమ లూబ్రికెంట్ ప్లాంట్‌కు ఇది సహజ ఎంపికగా నిలిచిందన్నారు. ఎక్సాన్ మొబిల్ లూబ్రికెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ విపిన్ రాణా మాట్లాడుతూ? భారతదేశంలో అధిక పనితీరు కలిగిన లూబ్రికెంట్‌లను అందించే ప్రముఖ ప్రొవైడర్లలో ఒకరిగా తమ స్థానాన్ని బలోపేతం చేసే దిశగా ఇది ఒక దశ మార్పు అన్నారు. స్థానికంగా తయారీ తమ సప్లై ఛైయిన్‌ను సులభతరం చేస్తుందన్నారు. తమ భారతీయ వినియోగదారులు, వినియోగదారుల అవసరాలను మరింత సులభంగా తీర్చడానికి తమకు వీలు కల్పిస్తుందన్నారు.

# తెలంగాణ పథకాలు అద్భుతం అంటారు.. కానీ నయా పైసా ఇవ్వరు : మంత్రి హరీశ్ రావు



మెదక్, ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ పథకాలు అద్భుతమని తియ్యటి మాటలు చెబుతారు.. అవార్డు ఇస్తారు కానీ నయా పైసా ఇవ్వరని కేంద్ర సర్కార్ పై మంత్రి హరీశ్ రావు మండపడ్డారు. తాగునీటి కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా పక్షపాతం చూపుతుందన్నారు. మిషన్ భగీరథకు రూ.13 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పినా 13 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. ఈ విధంగా తెలంగాణకు కేంద్రం తీరని అన్యాయం చేస్తున్నది వాస్తవం కాదా? అని మంత్రి హరీశ్ రావు నిలదీశారు. ఆరు జిల్లాల్లో మిషన్ భగీరథ నీళ్ల పంపిణీకి స్థిరీకరించేందుకు ఉపయోగపడే భారీ ప్రాజెక్టుకు ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. మిషన్ భగీరథ స్కీంను మోదీ గజ్వేల్‌లో ప్రారంభించి, అభినందించలేదా? అని ప్రశ్నించారు. మిషన్ భగీరథను రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే చేపట్టినట్లు మంత్రి స్పష్టం చేశారు. మల్లన్నసాగర్ నుంచి ఆరు జిల్లాల్లోని 10 నియోజకవర్గాల్లోని 1922 గ్రామాలకు తాగునీరు అందిస్తామన్నారు. హైదరాబాద్ నగరానికి కూడా వేలు జరగబోతుందన్నారు. ఇప్పటి వరకు 300 మిలియన్ లీటర్ల నీరు సరఫరా అవుతుండగా, ఇప్పుడు మరో 300 మిలియన్ లీటర్ల నీటి సరఫరాకు అవకాశం ఏర్పడింది. భవిష్యత్‌లో పెరిగే హైదరాబాద్ అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ పది నియోజకవర్గాలకు గ్రావిటీ ద్వారా నీటి సరఫరా అవుతుందన్నారు. భవిష్యత్ 50 ఏండ్ల అవసరాలకు అనుగుణంగా ఈ పథకాన్ని రూపొందించినట్లు మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు.

# రూ.986 కోట్లతో పెగాసస్ మాదిరి 'కాగ్నైట్' స్పైవేర్‌ను కేంద్రం కొంటోంది: కాంగ్రెస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రూ.986 కోట్లతో పెగాసస్ మాదిరి 'కాగ్నైట్' (అనీణనిఎబివ) స్పైవేర్‌ను కొనేందుకు ప్రయత్నిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ప్రతిపక్ష నేతలు, మీడియా, స్వచ్ఛంద సంస్థలపై నిఘా పెట్టేందుకు ఈ గూఢచర్య సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తారని ఆరోపించింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా మీడియాతో సోమవారం మాట్లాడారు. పెగాసస్ స్పైవేర్ గురించి అందరికీ తెలిసిపోవడంతో 'కనీస పాలన-గరిష్ట నిఘా' ఉన్న ప్రభుత్వం మార్కెట్లో ఉన్న కొత్త స్పైవేర్ 'కాగ్నైట్' కోసం చూస్తున్నదని విమర్శించారు. 'ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాలను మాత్రమే ద్వేషిస్తుందని నేను భావించాను. అయితే తమ మంత్రులపై కూడా గూఢచర్యం సాఫ్ట్‌వేర్‌ను వారు ఉపయోగించారు' అని ఖేరా ఆరోపించారు.

కాగా, దేశంలోని ఇద్దరు గూఢచారులు చట్టాన్ని, మీడియాతో సహా ఎవరినీ నమ్మరని పవన్ ఖేరా విమర్శించారు. అందుకే స్పై సాఫ్ట్‌వేర్, ఇజ్రాయెల్ టెక్నాలజీని కొనుగోలు చేసేందుకు పన్ను చెల్లింపుదారుల కోట్లాది డబ్బును ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. తన అబద్ధాల రాజభవనం కూలిపోతుందని చక్రవర్తి భయపడుతున్నారంటూ పరోక్షంగా ప్రధాని మోదీని దుయ్యబట్టారు. అందుకే ప్రతిపక్షాలు, జర్నలిస్టులు, న్యాయవ్యవస్థ, పౌరులతోపాటు సొంత మంత్రులపై కూడా గూఢచర్యం చేయడానికి ప్రభుత్వం కొత్త సాంకేతికతను ఉపయోగిస్తుందని ఆరోపించారు. అలాగే 'కాగ్నైట్' సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయడానికి ఏ మంత్రిత్వ శాఖకు టాస్క్ ఇచ్చారు? దాని కోసం ఎంత ఖర్చు చేస్తున్నారు? అని ఆయన ప్రశ్నించారు.

# మర్రిపెల్లి రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలి

## -చుక్క నీరులేక పది గ్రామాలలో సాగు, త్రాగునీటి ఇబ్బందులు

## - జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): మర్రిపెల్లి రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలని, చుక్క నీరులేక పది గ్రామాలలో సాగు, త్రాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయనిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూగత పది సంవత్సరాలుగా పనుల పేరిట చెరువుకు గండి తీశారని, రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలనిజ్ పెద్దమ్మ, మడేలయ్యా దేవాలయాలకు సంబంధించిన నిధులు రజక, ముదిరాజ్ సంఘాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్యం నిర్లక్ష్యం, ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఇన్ని సంవత్సరాలు ఆలస్యం అవుతుందన్నారు.నెల రోజుల్లో పనులు ప్రారంభించక పోతే కాంగ్రెస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

అధికార పార్టీ 55 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నామని ప్రకటన చేయడం పచ్చి అబద్ధం అని స్పష్టం చేశారు.వ్యవసాయ శాఖ అధికారుల లెక్క ప్రకారం వేములవాడ రూరల్ మండలలో సుమారు 10 వేల ఎకరాలు, చందుర్తి మండలలో సుమారు 14 వేల ఎకరాలు రైతులు వ్యవసాయం చేస్తున్నట్టుగా లెక్కాలో ఉన్నదన్నారు.

కోనారావుపేట, రుద్రంగి వేములవాడ అర్బన్, కథలాపూర్ భీమారం, మేడిపల్లి మండలలోకి గోదావరి జిల్లాలు (చుక్క) నీరు పోలేదన్నారు.

అధికారుల లెక్కల ప్రకారం చూస్తే సుమారు 20 వేల ఎకరాలకు సాగునీరు వస్తున్నట్లు లెక్క ఉందన్నారు.పదే పదే 55 వేల ఎకరాలకు సాగు నీరు ఇస్తున్నామని ప్రకటన పచ్చి బూటకం అని రైతులు ప్రజలు గమనించాలని కోరారు. 30 మాసాల క్రితం లింగంపేటలో పైపులైను తెగిపోవడం వల్ల ఇంతవరకు మరమ్మత్తులు చేపట్టడం లేదన్నారు. కలిగోట సూరమ్మ ప్రాజెక్టు పూర్తి కాలేదు క్రింద 43 వేల ఎకరాలకు నీళ్లే ఇవ్వలేరన్నారు. వారి వెంట వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్, ఎదురుగట్ల సర్పంచ్ కరుణాకర్, సంఘ స్వామి యాదవ్, బత్తిని ఎల్ల గౌడ్, మానుపాటి పరుశరాములు, జాగిరి సురేష్, రొండి రాజు, శ్రీనివాస్, సాయి, మల్లేశం, చల్ల సురేష్, బండ శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, హరి నందన్ రెడ్డి, పట్టిక శ్రీనివాస్ రెడ్డి, దాన వేణు, చిలక ప్రభాకర్, స్థానిక రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ క్రూరమైన చర్య

## - ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

అమరావతి, ఏప్రిల్ 10:ఎంతో చరిత్ర కలిగిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఓ క్రూరమైన చర్యగా భారత రాష్ట్ర సమితి ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ అభివర్ణించారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో జరిగిన సభలో సోమవారం ఆయన మాటాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ బాధ్యత భారత రాష్ట్ర సమితిదేనన్నారు. రాజకీయ కుట్రలను అడ్డుకుని తీరుతామని, విశాఖ వాసులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. విశాఖలో చదువుకున్నానని, అప్పట్లో స్టీల్ ప్లాంట్ ఉద్యమాలను కళ్లారా చూశానంటూ గుర్తు చేసుకున్నారు.

విశాఖలోనే గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ చేశానని, ఐఏఎస్‌గా ఎంపికైందని ఇక్కడి నుంచేనన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ నష్టాల్లోకి నెట్టివేయబడిన సంస్థ, అలాంటి క్లిష్టమైన సమయంలో కార్మికులు కష్టపడి, చమటోడ్చి విశాఖ స్టీల్‌ప్లాంట్ ఆస్తులను రూ. 3లక్షల కోట్లకు పెంచారన్నారు. కార్మికుల కష్టాన్ని కబ్జా చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అదానీకి కట్టబెట్టేందుకు బీజేపీ సర్కారు పావులు కదుపుతోందని, ప్రజల ఆస్తులను ప్రైవేట్ శక్తులకు అప్పగించాలని మోదీ చూస్తున్నారని విమర్శించారు. ఇదేనా బీజేపీ సిద్ధాంతమంటూ ప్రశ్నించారు. అదానీ బొగ్గు దిగుమతులకు స్టీల్ ప్లాంట్ భూములు కావాలని, గంగవరం పోర్టుని అదానీ దిగుమతుల కోసం ఉపయోగిస్తున్నారని, ఇప్పుడు స్టీల్ ప్లాంట్‌పైనా అదే కుతంత్రాన్ని ప్రయోగిస్తున్నారని మండిపడ్డారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ. 5 వేలకోట్లు ఇవ్వలేని దుస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉన్నదా? అంటూ నిలదీశారు. కేంద్ర బడ్జెట్ రూ. 45లక్షల కోట్లని, అందులో రూ. 5వేల కోట్ల సాయం విశాఖకు కేంద్రం చేయలేదా? అని నిలదీశారు. కనీసం రుణమైనా ఇవ్వాలని, కేంద్రం ఇచ్చిన రుణాన్ని వడ్డీతో సహా విశాఖ స్టీల్‌ప్లాంట్ తీరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్టీల్‌ప్లాంట్ ఆస్తులే ప్లాంట్‌కు శ్రీరామ రక్షని, అందుకే నిర్వాసితులు ఇచ్చిన భూముల్ని వెనక్కి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణలో వైసీపీతోపాటు మిగితా రాజకీయ పక్షాలు చేతులెత్తేశాయని, అందుకే ఆ బాధ్యతను బీఆర్ఎస్ అధినేత కేచంద్రశేఖర్ రావు భుజానికెత్తుకున్నారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉద్యమానికి కేసీఆర్ అండగా నిలవాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయని, ఆయన వస్తే అన్ని ఏర్పాట్లు చేస్తామని చెబుతున్నారన్నారు. ఈ సందర్భంగా వారికి చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్లాంట్‌కి గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# మహనీయుల జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించాలి..!-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.



సంగారెడ్డి, ఏప్రిల్ 10 (నేటి నిజం ప్రతినిధి ) జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీకి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించి మహనీయుల జయంతోత్సవాల నిర్వహణ, రెండో విడత గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు, మంత్రి పర్యటన ఏర్పాట్లు, హైదరాబాద్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా ప్రజలు పాల్గొనేందుకు చేయాల్సిన ఏర్పాట్ల పై కలెక్టర్ పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ మాసంలో నిర్వహించు ఆయా మహనీయుల జయంతోత్సవాలలో అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీకి పూర్తి ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గొర్రెల పంపిణీ అమలు విధి విధానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా లబ్ధిదారుల వాటా సేకరించాలని సూచించారు. ఇట్టి విషయమై నియోజకవర్గస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఈనెల 14న హైదరాబాదులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని ఆయా అధికారులకు సూచించారు. జిల్లా నుండి హైదరాబాద్ కార్యక్రమానికి సజావుగా చేరుకునే విధంగా ప్రణాళిక చేసుకోవాలన్నారు. ప్రతి నియోజకవర్గము నుండి 300 మంది హాజరయ్యేలా చూడాలన్నారు. ప్రతి బస్సుకు లైజన్ అధికారిని నియమించాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలకు సూచించారు.

కార్యక్రమానికి వెళ్లే వారికి బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, వాటర్ బాటిల్స్, తదితర ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈనెల 11 మరియు 12న రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖల మంత్రి హరీష్ రావు జిల్లాలో వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్న నేపథ్యంలో ఆయా కార్యక్రమాల ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆయా అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి,ఆయా జిల్లా అధికారులు, నియోజకవర్గ,మండల ప్రత్యేకాధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 49 ఆర్జీలు ఆర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ ..!

సంగారెడ్డి, ఏప్రిల్ 10 (నేటి నిజం ప్రతినిధి ) ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ శరత్, అధనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ప్రజావాణిలో మొత్తం (49) ఆర్జీలు రాగా,అందులో రెవెన్యూ శాఖకు సంబంధించి (19) అర్జీలు రాగా, ఎస్సీ కార్పొరేషన్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, పంచాయితీ, హౌసింగ్,మహిళా శిశు, వికలాంగుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పన, తదితర శాఖలకు సంబంధించి ( 30 ) దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ ఆయా దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఇచ్చి వెంటనే సమస్య పరిష్కరించాలని సూచించారు. తమ పరిధిలో పరిష్కరించదగినవి వెంటనే పరిష్కరించాలని, జాప్యం చేయరాదని సూచించారు.

భూ సమస్యలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పించాలని, పింఛన్లు, స్వయం ఉపాధికి రుణం మంజూరు, ఔట్సోర్సింగ్ లో ఉద్యోగం కల్పించాలని, మూడు చక్రాల కుర్చీ ఇప్పించాలని, తదితర సమస్యలపై ఆర్జీలు అందాయి.

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ ఏఓ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం- అధ్యక్షుడుగా మందుల వెంకటేశ్వర్లు

ఖమ్మం,ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నందు సంఘ అధ్యక్షులు మందుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకు సంఘ చైర్మన్ నున్న రాధాకృష్ణ హాజరైనారు. సంఘ సమావేశ కార్యక్రమం నందు 2023-24వ సంవత్సరమునకు గాను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఖమ్మం వారు నిర్వహించే సంఘ కార్యక్రమల గురించి చర్చించారు. 2023 మే నెలలో సీనియర్స్ మెన్ అండ్ ఉమెన్ రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణపై కూడా చర్చించడం జరిగింది. తర్వాత జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఖమ్మం ఉపాధ్యక్షుడు అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు ఉద్యోగ పదోన్నతి పొందిన సందర్భంగా సంఘ సభ్యులందరూ అతనిని ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గము ఏర్పాటైన సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన బిఈ స్టాండ్లీ జోన్స్, కే. సారంగపాణి, ను సంఘ సభ్యులందరూ అభినందించారు. ఈ సంఘంలో ఈ సమావేశం నందు 2023-24వ సంవత్సరంలో జిల్లా స్థాయి పోటీల నిర్వహణ బాధ్యతలను ఖమ్మానికే పరిమితం కాకుండా జిల్లా నలుమూలల జిల్లాస్థాయి పోటీల ఎంపికలు నిర్వహించాలని సంఘ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఇట్టి సమావేశము నందు అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ ఎండి. గౌస్,జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి. షఫీ కహమద్, కోశాధికారి ఎం. సుధాకర్,ఎన్. వెంకటేశ్వర్లు, ని హెచ్ కృష్ణయ్య,డి. రవికుమార్,ఎంఏ లీం, ఎండి. ముజాహిద్,మాధవి,ఎస్. చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో ఐదు ప్రధాన నగరాలలో ఉచిత ఈబీ-5 కన్సల్టేషన్స్ నిర్వహించనున్న యుఎస్ ఇమ్మిగ్రేషన్ (యుఎస్ఐఎఫ్)

హైదరాబాద్, ఏప్రిల్ 10: అంతర్జాతీయ భవిష్యత్‌ను నిర్దేశించే వ్యాపారాలు, విద్య, కెరీర్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలను కల్పించడంతో పాటుగా యునైటెడ్ స్టేట్స్‌లో నివాసముండే అవకాశాలను కల్పించేందుకు యుఎస్ ఇమ్మిగ్రేషన్ ఫండ్ (యుఎస్ఐఎఫ్) భారతదేశంలో ఏప్రిల్ 13 నుంచి ఈబీ?5 కన్సల్టేషన్స్‌ను నిర్వహించబోతుంది. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరులలో ఈ కన్సల్టేషన్స్‌ను నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా నిర్వహించే ఈ ఎక్స్‌క్లూజివ్ సెమినార్ల ద్వారా మదుపరులతో పాటుగా వారి కుటుంబాలకు ఈబీ 5 ప్రోగ్రామ్ పట్ల అవగాహన కల్పించడంతో పాటుగా అత్యున్నత నాణ్యత కలిగిన రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు పెట్టడం ద్వారా యుఎస్ గ్రీన్ కార్డ్ పొందే విధానం గురించి కూడా తెలుపనున్నారు. ఈ సమావేశాల ద్వారా యుఎస్ఐఎఫ్ బృందంతో ముఖాముఖి చర్చలు జరపడం కూడా చేయవచ్చు.

ఈ కార్యక్రమం గురించి యుఎస్ ఇమ్మిగ్రేషన్ ఫండ్ (యుఎస్ఐఎఫ్) అధ్యక్షుడు నికోలాస్ ఏ మాస్ట్రోయిన్నీ 3 మాట్లాడుతూ " ఈ సమావేశాలు భావి మదుపరులకు తగిన అవకాశాలను గురించి వెల్లడించడంతో పాటుగా ఈబీ5 వీసా ప్రోగ్రామ్ గురించి కూడా తెలుపుతుంది. మా బృందం, ఇమ్మిగ్రేషన్ అధికారుల సహాయంతో, భారతీయ మదుపరులు, వారి కుటుంబసభ్యులకు ప్రత్యామ్నాయ వీసా అవకాశంగా ఈబీ5 వీసాలు ఎందుకు నిలుస్తాయో వెల్లడించనున్నాము" అని అన్నారు.

1990లో యుఎస్ కాంగ్రెస్ ఈబీ?5 ప్రోగ్రామ్‌ను తీసుకువచ్చింది. గత కొద్ది సంవత్సరాలుగా రెండవ అతి పెద్ద ఈబీ5 ఇన్వెస్టర్ మార్కెట్‌గా ఇండియా నిలిచింది. కనీసం 8 లక్షల డాలర్లను అర్హత కలిగిన ప్రాజెక్టులో పెట్టుబడి పెట్టడంతో పాటుగా యుఎస్‌లో కనీసం 10 ఉద్యోగాలను సృష్టించగలిగిన వారికి ఈ వీసాలను అందిస్తారు.

భారతీయ మదుపరులు ఈ పథక ప్రయోజనాలను పొందడంతో పాటుగా గత 12 నెలల కాలంలో ఈబీ?5 వీసాల దరఖాస్తు పరంగా స్థిరంగా వృద్ధిని నమోదు చేస్తున్నారు.

ఏప్రిల్ 2023లో భారతీయ మదుపరులను యుఎస్ఐఎఫ్ కోసం ఇమ్మిగ్రేషన్ అటార్నీ భాగస్వాములు, ఎగ్జిక్యూటివ్ బృందం ముంబైలో ఏప్రిల్ 13-16 ; ఢిల్లీలో ఏప్రిల్ 17-18 ; హైదరాబాద్ లో ఏప్రిల్ 19-20; చెన్నైలో ఏప్రిల్ 23 - బెంగళూరులో ఏప్రిల్ 24-25 తేదీలలో కలుస్తారు.

ఈ మీటింగ్‌ను షెడ్యూల్ చేసుకోవడం కోసం https://visaeb-5.com/about-eb-5/eb-5-consultation/ చూడవచ్చు.

# పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసినందుకు చాలా ఆనందంగా ఉంది జూపల్లి

హైదరాబాద్ ఏప్రిల్ 10 (ఎక్స్‌ప్రెస్ న్యూస్): );: బీఆర్ఎస్ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసినందుకు చాలా ఆనందంగా ఉందని జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా సోమవారం ఆయన ఎమ్మెల్యే క్వార్టర్స్ దగ్గర మీడియాతో మాట్లాడుతూ పంజరంలో నుంచి బయటపడినట్లు ఉందన్నారు. దొరలగడీ నుంచి బయటకు వచ్చానని, పార్టీ సభ్యత్వం చేస్తామంటే కూడా పుస్తకాలు ఇవ్వలేదన్నారు. తనను ఎందుకు సస్పెండ్ చేస్తున్నారో సీఎం కేసీఆర్ చెప్పాలన్నారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పి సస్పెండ్ చేయాలన్నారు. బీఆర్ఎస్ బండారం బయటపడుతుందనే తనను సస్పెండ్ చేశారని జూపల్లి కృష్ణారావు అన్నారు.అంతకుముందు ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు జూపల్లి కృష్ణారావు వచ్చారు. ఆయనను అసెంబ్లీ భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. స్పీకర్ అనుమతి లేదని చెప్పారు. దీంతో భద్రతా సిబ్బందితో జూపల్లి కృష్ణారావు వాగ్వాదానికి దిగారు. స్పీకర్ ఆదేశాల మేరకే అనుమతి లేదని భద్రతా సిబ్బంది తెలిపారు.కాగా ఖమ్మం రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి.. పలువురు బీఆర్ఎస్ కీలక నేతలు హాజరవుతారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ అసంతృప్తి నేతలంతా ఏకతాటిపైకి వస్తారని.. ఇప్పటికే జూపల్లి, పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. జూపల్లి వ్యాఖ్యలను బీఆర్ఎస్ అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది.

ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు నేతలకు ముఖ్యమంత్రి కేసీఆర్ షాక్ ఇచ్చారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా ఈ ఇద్దరు నేతలు నిన్న అనుచరులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా సీఎం కేసీఆర్, మంత్రి కేసీఆర్ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. గత ఏడాదిన్నర నుంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీపై ఆగ్రహంతో ఉంటూ వస్తున్నారు. సీఎం కేసీఆర్‌పై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. అయినప్పటికీ అధిష్టానం ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా ఆయన మద్దతుదారులపై బీఆర్ఎస్ అధిష్టానం వేటు వేసింది. దమ్ముంటే తనపై వేటు వేయాలని ఇప్పటికే పొంగులేటి సవాల్ విసిరారు. ఈ క్రమంలో నిన్నటి ఆత్మీయ సమ్మేళనంలో పొంగులేటి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆయనను సస్పెండ్ చేయాలని బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కాసేపటి క్రితమే అధినేత కేసీఆర్ ప్రెస్‌నోట్‌ను విడుదల చేశారు. పార్టీ నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందన ఇరువురిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు లేఖలో తెలిపారు.

# 2023 ఎన్నికల్లో నేనేంటో చూపిస్తా

## - ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌ను గెలవనివ్వను

## - పార్టీలోనే లేనని చెప్పి ఎలా సస్పెండ్ చేశారు?

## - బీఆర్ఎస్ బహిష్కృతనేత, మాజీఎంపీ పొంగులేటి

ఖమ్మం,ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నుంచి ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు తాకని వ్వనని బీఆర్ఎస్ బహిష్కృత నేత, మాజీ ఎంపీ పొంగులేటి



శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. భవిష్యత్తులో తనలాంటి అసంతృప్త నేతలను ఏకంచేసి తానేంటో చూపిస్తానన్నారు.మొత్తానికి రావణాసురుడి కబంధ హస్తాలనుంచి ఇన్నాళ్లకు విముక్తి కలిగి భద్రాద్రి శ్రీరాముడి పాదాలను తాకే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు చేబుతున్నానని వ్యాఖ్యానించారు.సోమవారం ఆయన ఖమ్మం లో మీడియాతో మాట్లాడారు.ఎన్నో విషయాల్లో కేసీఆర్,కేటీఆర్ మాటలు విని మోసపోయానని ఆవేదన వ్యక్తంచేశారు.ఇన్నేళ్లూ తనను వాడుకుని నమ్మక ద్రోహం చేశారని ధ్వజమెత్తారు.పొంగులేటి పార్టీలోనే లేనన్నారు..మరి పార్టీలో లేని వ్యక్తిని ఇప్పుడు ఎలా సస్పెండ్ చేస్తారని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలోనే కాదు..రాష్ట్ర రాజకీయాలనే మలుపుతిప్పే ప్రయత్నం చేస్తానని,అందుకు సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. అతి కొద్ది రోజుల్లోనే జెండా,ఎజెండా ప్రకటించబోతున్నట్లు పొంగులేటి వెల్లడించారు.

# ఉత్తర తెలంగాణకు గేట్ వేగా కరీంనగర్ : మంత్రి గంగుల

కరీంనగర్, ఏప్రిల్ 10:ఉత్తర తెలంగాణకు గేట్ వేగా కరీంనగర్ నిలువనున్నదని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ మానేరు వంతెనపై నిర్మించిన తీగల వంతెనను ఈ నెల 14న ప్రారంభించనున్నట్లు తెలిపారు. మంత్రి సోమవారం కలెక్టర్ కర్ణన్, సీపీ సుబ్బారాయుడుతో కలిసి కేబుల్ బ్రిడ్జి అప్రోచ్‌రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మానేరుపై రూ. 224 కోట్లతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు.

అప్రోచ్ రోడ్డు పనులు డైనమిక్ లైటింగ్ సిస్టం పనులు తుదిదశకు చేరాయన్నారు. ప్రారంభోత్సవం తర్వాత ప్రతి ఆదివారం సాయంత్రం 6 నుంచి రాత్రి 12 గంటల వరకు సందర్శకులకు అనుమతిస్తామని వెల్లడించారు.

ప్రజల సందర్శన నిమిత్తం కొద్ది రోజుల పాటు క్రాకర్‌షోలు, లేజర్ షోలు, ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు వంతెనకు ఇరువైపులా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జి నగరానికి ఓ పర్యాటక కేంద్రంగా ఉంటుందన్నారు.

ఈ బ్రిడ్జిపై రూ. 6.5 కోట్లతో డైనమిక్ లైటింగ్ పనులు పూర్తవుతాయన్నారు. ఇదిలా ఉండగా.. మానేరు రివర్ ఫ్రంట్ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని, మరో ఆరు నెలల్లో పనులు పూర్తవుతాయన్నారు. మంత్రి వెంట మేయర్ సునీల్‌రావు ఉన్నారు.

# జిల్లా స్థాయి సదస్సును విజయవంతం చేయాలి

## -సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు యెల్ల పోశెట్టి



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): వీర్నపల్లి మండలకేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ గుడి ఆవరణలో వీర్నపల్లి మండల సాంస్కృతిక కళాసంస్థల సమాఖ్య మండల అధ్యక్షులు నేరేళ్ల ముత్యం గౌడ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా సాంస్కృతికకళాసంస్థల సమాఖ్య రాజన్నసిరిసిల్ల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు యెల్ల పోశెట్టి హాజరయ్యారు. ఈ సందర్భంగా యెల్ల పోశెట్టి మాట్లాడుతూ అంతరించిపోతున్న ప్రాచీన కళలనుకాపాడేందుకు అందరూ సహకరించాలన్నారు. వీర్నపల్లి మండలంలో చాలామంది కళాకారులు ఉన్నారని, జిల్లా కేంద్రంలో వచ్చే నెలలో జరిగే కళాకారుల జిల్లాస్థాయి సదస్సుకు కళాకారులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లేశం, ఎంపీటీసీ అరుణ్ కుమార్, వీర్నపల్లి సర్పంచ్ శ్రీపాటి దినకర్, మండల కళాకారుల సమాఖ్య ఉపాధ్యక్షులు నీలం రాజేష్ బాబు, ప్రధాన కార్యదర్శి చొక్కి లచ్చయ్య, జిల్లా సమాఖ్య ప్రధాన కార్యదర్శి వారాలదేవయ్య, కోశాదికారి బుర్రిశంకరయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి కనపర్తి హనుమండ్లు, జిల్లా ప్రచార కార్యదర్శి సోమినేని బాలు, చందుర్తి మండల అధ్యక్షులు దొంగర్తి లక్ష్మీరాజం, జిల్లా కార్యవర్గ సభ్యులు వీర్నపల్లి కిషన్, జంగా రామ్ రెడ్డి, పెండ్యాల బాల్ రెడ్డి, మహిళా కోలాట కళాబృందకళాకారులు, మల్యాల సాయిబాబా, దాదావు చుట్టుపక్కల గ్రామ కళాకారులు 80 మంది వరకు హాజరయ్యారు.

# రైస్ కెర్నల్ మాన్యు ఫాక్చరింగ్ ప్లాంట్‌ను ప్రారంభించిన డీఎస్ఎం

హైదరాబాద్, ఏప్రిల్ 10: ఆరోగ్య, పౌష్టికాహారంలో అంతర్జాతీయంగా లక్షిత, శాస్త్ర ఆధారిత సంస్థ రాయల్ డీఎస్ఎం, నూతన ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్ తయారీ కేంద్రాన్ని హైదరాబాద్ వద్ద ప్రారంభించింది. దేశవ్యాప్తంగా, విస్తృత శ్రేణిలో ఈ ప్రాంత వాసుల పౌష్టికాహార అవసరాలను తీర్చేందుకు తగిన మద్దతును ఈ కేంద్రం ద్వారా అందించనుంది. ఈసందర్భంగా డీఎస్ఎం హెల్త్ న్యూట్రిషన్ అండ్ కేర్ డైరెక్టర్?సౌత్ ఆసియా ఆనంద్ దివాన్జీ మాట్లాడుతూ ఆహార పోషక నాణ్యత మెరుగు పరచడంలో డీఎస్ఎం ప్రపంచ ప్రసిద్ధి చెందిన నైపుణ్యాన్నితీసుకురావడం పట్ల సంతోషంగా ఉన్నామన్నారు.

ఇది ఎంతోమంది ప్రజల ఆరోగ్యంపై అసాధారణ ప్రభావాన్ని చూపుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఆదాయ వర్గాల ప్రజల్లోనూ దాగిన ఆకలి సవాళ్లను పరిష్కరించడంలో తమ కంపెనీ నిబద్ధతకు అనుగుణంగా ఇది ఉంటుందన్నారు. భారత ప్రభుత్వ ఆరోగ్య లక్ష్యాలకు మద్దతునూ అందిస్తుందన్నారు. ఈ ఉత్పత్తి సౌకర్యం భవిష్యత్‌లో నాణ్యమైన ఫోర్టిఫికేషన్ పద్ధతుల కోసం నూతన ప్రమాణాలను ఏర్పరచగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

# పీజీయోథెరపీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## – రాష్ట్రంలోనే మొట్ట మొదటి పీజీయోథెరపీ క్లినిక్‌ను ప్రారంభించిన మంత్రి కే టి ఆర్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో ఏర్పాటు చేసిన పీజీయోథెరపీ క్లినిక్ ను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తంగళ్ళపల్లి మండల కేంద్రం పీహెచ్ సి లో రాష్ట్ర మంత్రి కే తారక రామారావు ని ో వ ు ఎ ా ం ు ం ప్రారంభించారు.తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 9 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పీజీయోథెరపీ సేవలు ప్రారంభమయ్యాయి.ఒక్కో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రూ.90 వేల తో ట్రాన్స్‌క్యుటేనియస్ ఎలక్ట్రికల్ నర్వ్ స్టిమ్యులేషన్, అల్ట్రాసౌండ్, ట్రాక్షన్ ఎలక్ట్రోథెరపీ వంటిపీజీయోథెరపీ పరికరాలను సమకూర్చి ప్రత్యేక క్లినిక్ ను ఏర్పాటుచేశారు.సహజంగానే ఎదుర్కొనే వ్యాధులలో ప్రధానంగా వెన్ను, అరికాళ్లు, పిక్కలు, మోకాళ్లు, భుజాలతో పాటు ఇతర నొప్పుల నివారణకు నిపుణులైన వైద్యులతో ఫిజియోథెరపీతో సేవలు అందించనున్నారు. పీజీయోథెరపీ క్లినిక్ ను ప్రారంభించిన అనంతరం సేవలు పొందేందుకు వచ్చిన అమృతవ్వ అనే వృద్ధురాలి నీ మంత్రి కే తారక రామారావు పలకరించారు. బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పీజీయోథెరపీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోనీస్వస్థత పొందాలని కోరారు.



కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, రాష్ట్ర పవర్‌లూం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు ,,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ , జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీరాములు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గాయపడ్డ వ్యక్తికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): కథలాపూర్ మండలం బొమ్మెన గ్రామానికి చెందిన చెప్యాల సాయిరాం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా, ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అతడిని పరామర్శించారు. ఈ సందర్భంగా గాయపడ్డచెప్యాల సాయిరాం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన వెంట స్థానిక సర్పంచ్శ్రీలావణ్య-తిరుపతి, ప్యాక్స్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, మండల ఓసీ సెల్ అధ్యక్షుడు రొక్కం హరీష్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పిడుగు ఆనంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుణాకర్ రెడ్డి, పిడుగు సంజీవ్, కొమ్ములు కిషన్, శ్రీనివాస్, జగన్, గంగాధర్, గోవర్ధన్, ప్రసాద్, నర్సయ్య, గంగారెడ్డి తదితరులు ఉన్నారు.

# మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ నూగురి అరవింద్‌కు సత్కారం



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 10: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణానికి చెందిన డాక్టర్ నూగురి అరవింద్ ను సోమవారం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూగురి అరవింద్ కంప్యూటర్ సైన్స్ విభాగంలో 'సెక్యూరింగ్ యూజర్ డాటా బేస్ ఫ్రమ్ ఎమ్యూల్ ఇంజక్షన్ అటక్స్ యూజింగ్ ఏనాన్సడ్ మిషన్ లర్నింగ్ ఆల్గరిథనీ' అనే అంశంపై పరిశోధన జరిపి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందడం అభినందనీయమని అన్నారు. అనంతరం డాక్టరేట్ పొందిన నూగూరి అరవింద్ మాట్లాడుతూ తాను పుట్టిన, చదువుకున్న ఊరిలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ద్వారా సన్మానం చేయడం సంతోషంగా ఉంది అన్నారు. తదనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఆలయ పార్కింగ్ స్థలంలో 150 మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ట్రస్టు ద్వారా దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం 697 రోజుల నుండి నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అన్నదాతలుగా పంబి విష్ణు ప్రసాద్ దంపతులు, నూగూరి ప్రకాశం దంపతులు (రిటైర్డ్ సూపరింటెండెంట్, రాజన్న ఆలయం), తిప్పర్తి రాజేష్ దంపతులు, కుటుంబ సభ్యులు, జువ్వాడి వెంక టేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు వున్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, కొప్పుల హనుమాండ్లు, నూగూరి ప్రకాశం, నూగూరి అరవింద్, టీ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడో వంతు పంట నష్టపోతేనే పరిహారం?.

హైదరాబాద్, ఏప్రిల్ 10:దాదాపు పద్దెనిమిది జిల్లాల్లో వ్యవసాయ రంగానికి తీవ్రమైన నష్టాన్ని కలిగించిన అకాల వర్షాలు, వడగండ్లు రైతాంగాన్ని కోలుకోలేని విధంగా చేశాయి?. పెట్టుబడుల కోసం తెచ్చిన అప్పులు తీర్చడానికి మార్గం తోచని పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం కోసం వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. కానీ, వారికి ఆశా భంగం తప్పదన్న సంకేతాలు, అందుకు అనుగుణంగా వాస్తవ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

అధికారుల సర్వేలు, నివేదికలన్నీ పాత జీవో ప్రకారవే జరుగుతుండడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇటీవల సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు, "అకాల వర్షాలకు నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటాం.

ఎక రా?నికి రూ.10 వేలు చొప్పున అందజేస్తాం. త్వరలోనే నిధులు విడుదల చేస్తాం, కౌలు రైతులు సాగు చేసిన చోట వారికే పరి హారం ఇస్తాం" అంటూ ఇటీవల అన్ని జిల్లాల్లో అధికారులు ప్రకటించారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను పరామర్శించిన తర్వాత ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం విదితమే.

కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితులు మరో రకంగా ఉన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన స్థాయిలో నష్టపోయిన రైతులందరికీ పరిహారం వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పంట నష్టం సర్వేకు వస్తున్న అగ్రికల్చర్ ఆఫీసర్లు 33శాతం పంట పాడైతేనే పరిగణనలోకి తీసుకుంటు న్నారు. కోసి, ఎండబెట్టిన పంటకు పరిహారం అందదని, మిర్చి సాగు కాలం పూర్తి కావడంతో దాన్ని లెక్కలోకి తీసుకోవడం లేదు. ఇప్పటివరకున్న జీవో ప్రకారం నిబంధనలు అత్యంత కఠినతరంగా ఉన్నాయి.

కమతాల వారీగా రైతు సాగు చేసిన విస్తీర్ణంలో 33శాతం పంట నష్టపోతేనే పరిహారం పొందేందు కు రైతులు అర్హత కలిగి వుంటారు. ఆ మార్గదర్శకాల మేరకే అధికారులు జాబితాలు సిద్ధం చేస్తున్నారు. జీవోను పునరుద్ధరిస్తే తప్ప బాధిత రైతులందరికీ న్యాయం జరిగే అవకాశం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఈ క్రమంలో పంట నష్టం మూడోవంతు దాటని లక్షలాది మంది రైతుల్లో ఆందోళన కనిపిస్తోంది. చివరకు మక్కజొన్న తప్పించి వరి, మిర్చి, మామిడి సహా చాలా పంటలకు ప్రభుత్వం అందించే పరి హారం వర్తిస్తుందా లేదా అని బాధిత రైతులు ఆందోళన చెందు తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన తర్వాత మూడు వారాలు కావస్తున్నా ఎలాంటి సాయం చేతికందకపోవడంతో ఇంకెప్పుడా అని ఎదురుచూస్తున్నారు.

కొన్ని పంటలకే పరిహారం

ఫీల్డ్ సర్వేలో పాల్గొంటున్న అధికారులు చెబుతున్న నిబంధనల ప్రకారం కొన్ని పంటలకే పరిహారం అందే పరిస్థితి కనిపిస్తోంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో కేవలం మొక్కజొన్న, వరి మాత్రమే పంట నష్టం సర్వే లెక్కల్లోకి వస్తోంది. మార్చి రెండో వారం వరకు మిర్చి రెండు కోతలు పూర్తవుతాయనే భావనలో ఉన్న ఆఫీసర్లు, పైకి కొన్ని జిల్లాల్లో సర్వే చేస్తున్నారు. కోతలు పూర్తయిన కమతాలకు పరిహారం పైసలిచ్చేలా కనిపించడం లేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మామిడి, మిర్చి, వరి పంటలకు సంబంధించి ఆఫీసర్లు సర్వే చేశారు. వరికి పొట్ట దశలో కాకుండా, గింజ దశలో ఉండి.. గింజలు రాలితేనే పరిహారం వస్తుందని చెబుతున్నారు. కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో మొక్కజొన్న, వరి, కర్బూజ, పుచ్చకాయ పంటలను ఆఫీసర్లు సర్వే చేశారు. సిద్దిపేట జిల్లాలో సన్‌ఫ్లవర్, మొక్కజొన్నకు మాత్రం పరిహారం అందే అవకాశం ఉంది. వరి, మామిడి రైతులకు రూల్స్ ప్రకారం పైసలు వచ్చే చాన్స్ లేదు. నాగర్ కర్నూలు జిల్లాలో మామిడి, సంగారెడ్డిలో మామిడి, మక్క టమాట రైతులకు మాత్రమే పరిహారం అందే అవకాశం కనిపి స్తోంది. అదికూడా మూడోవంతు పంట నష్టం జరిగిన రైతుల్లో నిబంధనల ప్రకారం జాబితాల్లో ఉన్నవాళ్లు సరాసరిగా 10 శాతం మాత్రమే ఉంటున్నారు. ఇక 33శాతం లోపు నష్టం జరి గినా రైతులు ఆశలు వదులుకోక తప్పని పరిస్థితులున్నాయి.

# ముత్యాలనగరిలో జస్ట్ ఎస్పైర్ పుస్తకాన్ని ఆవిష్కరించిన హార్డ్‌వేర్ పితామహుడు




హైదరాబాద్, ఏప్రిల్ 10:హైటెక్ సిటీ వద్ద నున్న టెక్ మహీంద్రా లెర్నింగ్ వరల్డ్ లో అజయ్ చౌదరి రచించిన 'జస్ట్ ఎస్పైర్ – నోట్స్ ఆన్ టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ ద ఫ్యూచర్' పుస్తకాన్ని హార్పర్ కొలిన్స్ విడుదల చేసింది.

టెక్ మహీంద్రా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రతిష్టాత్మక పద్మ భూషన్ అవార్డు గ్రహీత డాక్టర్ అజయ్ చౌదరి టెక్ మహీంద్రా ఎండీసీఈఓ సీపీ గుర్నానీ పాల్గొనడం తో పాటుగా ఫైర్ సైడ్ ఛాట్ చేశారు. దీనికి అనుసంధానకర్తగా టెక్ మహీంద్రా గ్లోబల్ సీపీఓ హెడ్ ఆఫ్ మార్కెటింగ్ హర్షవేంద్ర సోయిన్ వ్యవహరించారు. హైదరాబాద్ కేంద్రంగా కలిగిన టెక్నాలజీ మేజర్ నుంచి 500 మంది యువ ప్రతిభావంతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హెచ్‌సీఎల్ (1975లో భారతదేశపు తొలి స్టార్టప్‌లలో ఒకటి) ఫౌండర్లలో ఒకరైన డాక్టర్ చౌదరి యొక్క అసాధారణ ప్రయాణాన్ని ఈ పుస్తకం ప్రదర్శిస్తుంది. నేడు ఆయనను భారతీయ హార్డ్‌వేర్ పితామహునిగా కీర్తిస్తున్నారు.ఈ అద్భుతమైన సంగ్రహ పుస్తకంలో సాంకేతికతకు సంబంధించిన ప్రతి అంశమూ కవర్ చేశారు మరియు డాక్టర్ అజయ్ చౌదరి యొక్క అద్భుత ప్రయాణాన్ని వివరిస్తుంది. ఈ రంగంలో ఔత్సాహిక ప్రొఫెషనల్స్ అందరికీ ఇది బూస్టర్ డోస్‌లా పనిచేయనుంది.

ఈ పుస్తకావిష్కరణ సందర్భంగా టెక్ మహీంద్రా మేనేజింగ్ డైరెక్టర్? చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీపీ గుర్నానీ మాట్లాడుతూ "భారతీయ సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో ఆవిష్కరణ, విప్లవం, పరివర్తన పరంగా అజయ్ ఎంతో ముందున్నారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, మేనేజర్లు మరియు అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆరాటపడే ప్రొఫెషనల్స్ తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకమిది" అని అన్నారు.

నాలుగు దశాబ్దాల క్రితం, డాక్టర్ అజయ్ చౌదరి, అత్యంత ఉత్సాహపూరితమైన ప్రయాణాన్ని ఇండియాకు సొంత మైక్రో కంప్యూటర్ అందించాలనే లక్ష్యంతో ప్రారంభించారు. ఆయనతో పాటుగా డిజిటల్ ఎలకా?ట్రానిక్స్‌లోని అతని బృందం ఐటీ పరిశ్రమలో మూడు మైలురాళ్లు : పీసీ విప్లవం, మొబైల్ టెలిఫోనీ మరియు సిస్టమ్ ఇంటిగ్రేషన్‌లో తీసుకువచ్చారు. నేడు, చౌదరిని భారతదేశపు హార్డ్‌వేర్ పితామహునిగా కీర్తిస్తున్నారు. ఎలకా?ట్రానిక్స్‌లో స్వీయసమృద్ధి సాధించడంలో ఆయన కృషి అనన్య సామాన్యం. ఆయన గతంలో ఎన్నో ప్రభుత్వ కమిటీలలో పనిచేయడంతో పాటుగా ఇప్పటికీ భారతదేశాన్ని అంతర్జాతీయ ఎలకా?ట్రానిక్స్ కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నారు. ఆయన తోడ్పాటుకు గుర్తింపుగా, ఆయనకు భారతదేశంలో మూడు అతిపెద్ద పౌర పురస్కారం పద్మ భూషణ్‌ను 2011లో భారత రాష్ట్రపతి అందజేశారు.

డాక్టర్ అజయ్ చౌదరి మాట్లాడుతూ ''అద్భుతమైన ప్రతిభాపాటవాలు కలిగిన యువత నడుమ ఉండటం ఎప్పుడూ స్ఫూర్తి కలిగిస్తూనే ఉంటుంది. టీమ్‌ను కలుసుకునే అవకాశం అందించిన శ్రీ గుర్నానీ మరియు టెక్ మహీంద్రాకు మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలుపుతున్నాను. నా జీవితకాలంలో ఎన్నో మైలురాళ్లను చేరుకున్నాను. నాకు ఎంతో అందించిన సమాజానికి ,నేటి యువతరానికి తిరిగి ఇవ్వడానికి ఇది అత్యుత్తమ సమయం. ఈ పుస్తకమంతా కూడా నా జీవిత అభ్యాసాలు ఉంటాయి. అలాగే వీటిలో కొన్ని సుదీర్ఘ సవాళ్లను ఏ విధంగా అధిగమించానో కూడా తెలిపాను. నా అనుభవాలతో కూడిన పాఠాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని తమ ప్రొఫెషనల్ ప్రయాణానికి విజయవంతమైన మార్గం వేయగలరని ఆశిస్తున్నాను" అని అన్నారు.

# స్వర్ణకారులని చైతన్య అభివృద్ధి దిశగా నాయకత్వం పనిచేయాలి

## -ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్



లక్నో ఏప్రిల్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్); స్వర్ణకారులని చైతన్య అభివృద్ధి దిశగా నాయకత్వం పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ పిలుపునిచ్చారు. యూపీ వారణాసిలో జరుగుతున్నఅఖిల భారతీయ స్వర్ణకార సంఘ సమావేశం లకో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హాజరైన ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ ప్రసంగించిన వేణుమాధవ్ ప్రపంచీకరణ వల్ల మారిన స్వర్ణకారుల పరిస్థితిని కార్పొరేట్ సంస్థల చేతిలో నలిగిపోకుండా బ్యాంకుల ద్వారా స్వర్ణకార కుటుంబాలని ఆర్థిక పరంగా నిలిచే విధంగా నాయకులు తయారవ్వాలని ఆ రకంగా స్వర్ణకారులని చైతన్యం చేసి అభివృద్ధి దిశగా నాయకత్వం పనిచేస్తే ప్రస్తుతం ఉన్న కార్పొరేట్ వ్యవస్థకు దీటుగా నాయకులు సామాన్య స్వర్ణకారులకు అండగా చైతన్యంతో కూడిన సమావేశాలు ఏర్పాటు చేసి ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఆ రకంగా తీసుకువెళ్తే ఆంధ్రప్రదేశ్లో జరిగిన విధంగా ప్రతి రాష్ట్రంలో కూడా బ్యాంకులు స్వర్ణకారులు అండగా ఉండే పరిస్థితి ఉన్నదని బ్రహ్మాండంగా 23 సంఘాలు 100 కోట్ల పైగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి ముద్ర లోన్ తీసుకొని ఇ ఓ ఎ చెల్లింపులు 96.5 చెల్లించి స్వర్ణకారుల నిజాయితీ నిబద్ధత చాటారని రాష్ట్రంలో స్వర్ణకార నాయకత్వాలు బ్రహ్మాండంగా పని చేస్తున్నాయని నాయకత్వం ముందు చూపుతో ఆలోచనతో సామాన్య స్వర్ణ కారుల అభివృద్ధి కోసం ప్రణాళికలు వేసి వారిని చైతన్యం చేసి అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్లడం అని పోలీసులు వేదింపులు హాల్ మార్క్ ప్రభుత్వ నియమాలు మార్పుల కోసం పోరాడాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బహదూర్ సింగ్ వర్మ, ప్రధాన కార్యదర్శి రవి వర్మ, యుపి అధ్యక్షుడు రవి షరాఫ్, ప్రధాన కార్యదర్శి రాహుల్ , దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన ఈసీ నెంబర్లు హాజరయ్యారు

# రంజాన్ వేడుకల కోసం నెక్సస్ హైదరాబాద్ మాల్‌ను ప్రకాశవంతం చేసిన అత్యద్భుతమైన నెలవంక




హైదరాబాద్, ఏప్రిల్ 10: ఆకాశంలో నెలవంక కనిపించగానే ఈద్‌అల్‌ఫితర్ మరియు రంజాన్ పండుగ సంబరాలు కూడా మొదలవుతాయి. ఇస్లాం క్యాలెండర్ ప్రకారం, ఈ నెలవంకను షావ్వాల్ మూన్ అని కూడా అంటారు. ఎందుకంటే, చంద్రుని దశలను అనుసరించి 10వ నెలలో మాత్రమే ఇది కనిపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ముస్లింలు దీని కోసమే ఎదురు చూస్తుంటారు. ఈ పండుగ సంబరాలను మరింత ఆనందమయంగా మార్చేందుకు నెక్సస్ హైదరాబాద్ మాల్, ఇప్పుడు అత్యద్భుతమైన నెలవంకను మాల్ వద్ద అలంకరించింది. దుబాయ్‌లోని అత్యంత ప్రసిద్ధి చెందిన క్రీసెంట్ మూన్ టవర్ స్ఫూర్తితో ఏర్పాటు చేయడం ద్వారా రంజాన్‌ను స్నేహితులు మరియు కుటుంబసభ్యులతో వేడుక చేసుకునే అవకాశం కల్పిస్తుంది. నెక్సస్ హైదరాబాద్ మాల్‌లోని సెంట్రల్ అట్రియం ఏరియా వద్ద వినూత్నమైన ఫీచర్లతో వైభవోపేతంగా ఏర్పాటుచేసిన ఈ నెలవంక డిస్‌ప్లే వద్ద అద్భుతాలను ఆస్వాదించే అవకాశం అస్సలు వదులుకోవద్దు. ఈ అత్యద్భుతమైన ఇన్‌స్టాలేషన్ 30ఏప్రిల్ 2023 వరకూ రంజాన్ సంబరాలను సందర్శకులు జరుపుకునేందుకు అందుబాటులో ఉంటుంది. ఇక్కడ ఫోటోలను తీసుకోవ దంతో పాటుగా ప్రియమైన వారితో మరుపురాని జ్ఞాపకాలనూ సొంతం చేసుకోవచ్చు. నగరంలో ప్రతి ఒక్కరికీ ప్రీమియం షాపింగ్ అనుభూతులను కలిగిస్తామనే తమ వాగ్దానానికి కట్టుబడి ఈ రంజాన్ సీజన్‌లో అత్యద్భుతమైన డెకార్ తో అలంకరిం చడమే కాదు, 200కు పైగా అగ్రశ్రేణి బ్రాండ్లను అందుబాటులోకి తీసుకువ చ్చింది. వీటితో పాటుగా తమ కుటుంబ సభ్యులు , స్నేహితులతో కలిసి పసందైన రుచుల ఆస్వాదన చేసే అవకాశమూ ఇక్కడ ఉంది. నూతనం గా పునరుద్ధరించిన ఫుడ్ కోర్ట్‌లో ఎంచుకునేందుకు అనువుగా 20కు పైగా క్యుసిన్స్ అందుబాటులో ఉంటాయి.ఇక ఈద్ షాపింగ్ కోసం జరా మరియు సెఫోరా లాంటి బ్రాండ్లు ప్రత్యేకంగా నెక్సస్ హైదరాబాద్ వద్ద అందుబాటులోకి వచ్చాయి.ఈ వేడుకలను మరింత ఆహ్లాదంగా మార్చడానికి ఏప్రిల్ 15, 16 తేదీలలో మాల్‌ను అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచుతారు. అంతేకాదు, షాప్ షాపింగ్ మరింత ఆనందంగామలిచేందుకు ఉత్సాహపూరితమైన ఆఫర్లు, బహుమతులు కూడా అందిస్తున్నారు

# మాన్యువల్ ఫైళ్లను అంగీకరించేదిలేదు :జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం,ఏప్రిల్ 10: (నేటి నిజం ప్రతినిధి): కార్యాలయాల ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్ లోనే చేపట్టాలని,మాన్యువల్ ఫైళ్లను అంగీకరించేది లేదని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సోమవారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఫైళ్ల నిర్వహణ,పాత రికార్డుల పై చర్యలు,ఈ-ఆఫీస్,పాత కార్యాలయాల ఖాళీ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్యాలయ ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్ ద్వారా చేపట్టాలని, కాగిత రహిత ఫైళ్ళతో భద్రతనే కాక, రికార్డు మార్పు చేయడానికి ఆస్కారం ఉండదని అన్నారు.కొన్ని శాఖల వారు కలెక్టరేట్ కి సమర్పించే ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారా,మిగతా ఫైళ్లు మాన్యువల్ గా నిర్వహిస్తున్నారని, ఇలాకాక,అన్ని ఫైళ్లు ఈ-ఆఫీస్ ద్వారానే చేపట్టాలని ఆయన తెలిపారు.పాత ఫైళ్ల నిర్వహణ విషయంలో ఫైళ్లను విషయాన్ని బట్టి ఎల్డిస్,డీడీస్,ఆర్డిస్ గా విభజించి సమయానుసారం భద్రత,ఖండనంనకు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.స్వంత భవనాలు కలిగిన కార్యాలయాలు,ఐడిఓసికి తరలిన నేపథ్యంలో,వారి పాత భవనాలు,ఇతర కార్యాలయాలకు కేటాయింపు చేసినందునందున, ఆయా కార్యాలయాలు ఖాళీ చేసిన భవనాల్లో కేటాయించిన శాఖలు వెంటనే స్వాధీనం చేసుకొని, కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జీవో 58,59లపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి,దరఖాస్తుల సేకరణ చేయాలన్నారు.గ్రామాల్లో ఉన్న డొంకలు, వ్యవసాయ క్షేత్రాల రహదారులపై నివేదిక సమర్పించాలని ఆయన అన్నారు.స్ట్రాంగ్ రూమ్ నుండి మండలాలకు సంబంధించిన రికార్డులు ఇంకనూ ఉంటే,పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.కలెక్టరేట్ కు సంబంధించి రికార్డును పూర్తి స్థాయిలో ఐడిఓసికి తరలించాలన్నారు. ఫర్నీచర్, కంప్యూటర్లు పనికిరానివి ఉన్నచో ఖండనంకు చర్యలు తీసుకోవాలని



ఆయన తెలిపారు. మామిడి పండ్లు కార్బైడ్ ద్వారా మగ్గబెట్టు అవకాశాలు ఉన్నందున నిరంతర తనిఖీలు చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్నేహాలత మొగిలి,శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా,జిల్లా రెవిన్యూ అధికారిణి ఆర్.శిరీష,జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.